ఆదివారం
SUNDAY
1.12.2024
సంచిక: 103
సంపుటి: 16
వెల రూ.6.00
పేజీలు: 8
PAGES: 8
హైదరాబాద్
HYDERABAD

సమగ్ర కథనాలు, ఈ పేపర్ కోసం స్కాన్ చేయండి

ఋషి

ధర్మం కోసం అక్షర తపస్సు తెలుగు దినపత్రిక

శ్రీకృష్ణుడి మాట

నీదంటూ ఏదీ లేదు. నువ్వు మరణించిన తర్వాత దేన్నీ తీసుకెళ్లలేవు. భౌతిక, అవాస్తవిక అంశాలు అన్నీ ఇక్కడే వదిలి వెళ్లాలి.

ముహూర్తం

01 డిసెంబర్ 2024 - ఆదివారం శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు కార్తీక మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:34 సూర్యాస్తమయం - సా. 5:36 తిథిజి అమావాస్య ఉ. 11:48 వరకు సంస్కృత వారం భాను వాసరః నక్షత్రం అనురాధ మ. 2:14 వరకు యోగం సుకర్మ సా. 4:27 వరకు కరణం నాగవ ఉ. 11:48 వరకు సుష్మ్నమ రా. 12:180 వరకు వర్జ్యం రా. 8:18 నుండి రా. 10:00 వరకు దుర్ముహూర్తం సా. 4:07 నుండి సా. 4:52 వరకు రాహుకాలం సా. 4:13 నుండి సా. 5:36 వరకు యమగండం మ. 12:05 నుండి మ. 1:28 వరకు గుళికాకాలం మ. 2:50 నుండి సా. 4:13 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:58 నుండి తె. 5:46 వరకు అమృత ఘడియలు లేదుజి అభిజిత్ ముహూర్తం ఉ. 11:43 నుండి మ. 12:27 వరకు గమనిక: "o" అనగా మరుసటి రోజున

Published From HYDERABAD || www.rhushinews.com facebook: rhushinews twitter: rhushinews instagram: rhushinews

రుణమాఫీ చేసిన చరిత్ర మాదే

ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు లబ్ధి

మా ప్రభుత్వం ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసింది. దేశంలో మరే రాష్ట్రం ఇంత రుణమాఫీ చేయలేదని చెప్పడం గర్వంగా ఉంది. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత. "ప్రధాని మోదీ, కేసీఆర్ ఎవరైనా ఈ స్థాయిలో రైతులకు చేయగలరా?. -రేవంత్ రెడ్డి

రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోదీ సిద్ధమా?

బోనస్ పైసలు పడుతుంటే వాళ్ల గుండెలు అదురుతున్నయ్

రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్‌కు నిద్రపట్టడం లేదు

ఇంత పెద్దఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఎక్కడ్కెనా ఉందా?

మహబూబ్‌నగర్ రైతుపండుగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): గత ప్రభుత్వం వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసింది. కానీ, మా ప్రభుత్వం ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసింది. దేశంలో మరే రాష్ట్రం ఇంత రుణమాఫీ చేయలేదని చెప్పడం గర్వంగా ఉంది," అని వివరించారు. "రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత," అని గుర్తు చేశారు. "ప్రధాని తరువాయి 2 వ పేజీలో...

రైతు'బంద్' పెట్టే కుట్ర

బీఆర్ఎస్ పాలనలో రైతులు కళకళలాడారు

ఐక్యరాజ్యసమితి మెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్

కేసీఆర్ సంక్షేమాలు ప్రజలు మరిచిపోరు: హరీశ్

ఆనాడు కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలపై ఐక్యరాజ్య సమితిసాగుకు పెట్టుబడి సాయం అందించి రైతన్నకు భరోసా కల్పించిన రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బంద్ పెట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపింది. రైతుబంధు కంటే సన్నాలకిచ్చే రూ.500 బోనసే మేలని రైతులు చెబుతున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి చెప్పడం శోచనీయం.- హరీశ్

హైదరాబాద్, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): ప్రపంచంలో రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక పథకం రైతుబంధు అని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని గుర్తుచేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం రూపుమాపే ప్రయత్నం చేస్తుండడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లను క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ లెక్కన రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ.26 కోట్లు మాత్రమేనని చెప్పారు. అదే రైతుబంధు కింద ఏడాదికి రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఎకరాకు రూ.15 వేలు చెల్లిస్తే ఇది ఇంకా ఎక్కువ అవుతుందని తెలిపారు. మరి రైతు బంధు కంటే, తరువాయి 2 వ పేజీలో...

150 కోట్ల అక్రమాస్తులు

ఏఈఈ నిఖేష్ భారీ అవినీతి!

ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

2

రక్తపు వాంతులతో కుప్పకూలిన విద్యార్థి

నిజామాబాద్‌లోని కాకతీయ స్కూల్‌లో ఘటన.. కొడుకు మృతిపై తల్లిదండ్రుల అనుమానం!

నిజామాబాద్,నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): నిజామాబాద్‌లోని కాకతీయ స్కూల్‌లో గుడాల శివజశ్విత్ రెడ్డి(14) అనే తొమ్మిదో తరగతి విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపింది. స్వల్ప అస్వస్థతకు గురైన శివజశ్విత్ రక్తపు వాంతులతో కుప్పకూలి పోయాడు. ఆసుపత్రికి తరలించేలోపే ప్రాణాలు కోల్పోయాడు. అయితే తల్లిదండ్రులకు అలస్యంగా సమాచారం ఇవ్వడంతో అనుమానం వ్యక్తమైంది. దీంతో తమ కుమారుడి మరణం సహజ మరణం కాదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు తల్లిదండ్రులు. తెలంగాణలో విద్యార్థుల కష్టాలపై ఇప్పటికే దుమారం చెలరేగుతోంది. ఈ నేపథ్యంలో నిజామాబాద్‌లో స్టూడెంట్ మృతి కలకలం రేపింది. నిజామాబాద్ కాకతీయ విద్యా సంస్థల హాస్టల్‌లో 9వ తరగతి విద్యార్థి జశ్వంత్ మృతిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తల్లిదండ్రులు, బంధువులు. యాజమాన్యం నిర్లక్ష్యంతోనే తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయాడని, మూడ్రోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్నా.. తమకు సమాచారం ఇవ్వలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు కాకతీయ హాస్టల్‌లో విద్యార్థి మృతిపై నిరసన గా..నిజామాబాద్‌లో ఆందోళనకు సిద్ధమయ్యాయి విద్యార్థి సంఘాలు. కాకతీయ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. దీం తో కాకతీయ విద్యాసంస్థల దగ్గర పోలీసుల్ని మో హరించారు. విద్యార్థి మృతిపై విద్యాశాఖ అధికా రులు స్పందించారు. విచారణకు ఆదేశించారు. విద్యార్థి మృతిపై విచారణ చేపట్టిన ఎంఈవో.. స్కూల్ నిర్లక్ష్యం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామంటున్నారు.

ట్రేసబిలిటీ రూల్ TRAI

నేటి నుంచి ట్రాయ్ కొత్త నిబంధనలు అమలు

బంగ్లాదేశ్ హిందువుల కోసం చేయిచేయి కలిపి..

బంగ్లాదేశ్‌లో హిందువులు, హిందూ దేవాలయాలపై దాడిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్తు చేపట్టిన మానవహారం కార్యక్రమం విజయవంతమైంది. హైదరాబాద్‌లోని ఆబిడ్స్ సర్కిల్‌లో స్థానిక వీహెచ్‌పీ నేతలు మానవహారంగా నిల్చొని బంగ్లా హిందువులకు సంఘీభావం తెలిపారు. ఇస్లామిక్ మతోన్మాదం నశించాలని నినదించారు. ఆ దేశంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న హిందువుల రక్షణకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. వారి ఆర్తనాదాలను విని యావత్తు ప్రపంచం గళం విప్పాలని అన్నారు.



బంగ్లాలో ఇస్కాన్ అకౌంట్లు ఫ్రీజ్

ఢాకా, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): ఇస్కాన్‌తో లింకున్న 17 అకౌంట్లను 30 రోజుల పాటు ఫ్రీజ్ చేయాలని బంగ్లాదేశ్ అధికారులు ఆదేశించారు. మాజీ సభ్యుడు చిన్మయ్ కృష్ణదాస్‌ను దేశద్రోహం కింద అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్సియస్‌నెస్‌ను బ్యాన్ చేయాలని దాఖలైన పిటీషన్‌ను బంగ్లాదేశ్ హైకోర్టు కొట్టివేసింది. ఇస్కాన్‌కు చెందిన బ్యాంక్ అకౌంట్లను సీజ్ చేయాలని కోరుతూ వివిధ బ్యాంకులను బంగ్లాదేశ్ ఫైనాన్సియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ ఆదేశించింది. అక్టోబర్ 30వ తేదీన కృష్ణదాస్‌తో పాటు మరో 19 మందిపై చాటోగ్రామ్ కొత్వాల్ పోలీసు స్టేషన్‌లో దేశద్రోహం కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. చాటోగ్రామ్ మార్కెట్ ప్రాంతంలో హిందువులు ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఢాకాలోని హజ్రత్ షాజలాల్ ఎయిర్‌పోర్టులో దాస్‌ను అరెస్టు చేశారు. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించారు.

లోపలి పేజీల్లో...

తిరుమల కొండపై రాజకీయాలకు చెక్
నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు
రాజకీయ, ద్వేషపూరిత ప్రసంగాలను నిషేధించాలని టీటీడీ నిర్ణయం

ఏపీలో దంచికొడుతున్న భారీ వర్షాలు
కాకినాడపై ఫెయింజల్ తుపాన్ ప్రభావం
పలు జిల్లాల్లో భారీ వర్షాలు
కోతబారిన తీరప్రాంత గ్రామాలు
అధికారులు అప్రమత్తంగా ఉండాలి: చంద్రబాబు

గురుకుల బాటతో కాంగ్రెస్‌లో వణుకు
విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకే బాట
నాణ్యమైన భోజనం అందక రోడ్లపైకి విద్యార్థులు: ఆర్ఎస్

కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు
జనవరి 13 నుంచి మహా కుంభమేళా
1,225 ప్రత్యేక రైళ్లు: రైల్వే శాఖ

ఋషి దినపత్రిక కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా పనిచేయుటకు మండలాల వారీగా విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్న యువకులు 9666711515 నంబర్‌కు వాట్సాప్ ద్వారా,
rhushinews@gmail.com
మెయిల్‌కు బయో డేటా పంపగలరు.

రాశిఫలాలు 01.12.2024

మేషం: దూర ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ వాతావరణం గందరగోళంగా ఉంటుంది. బంధు వర్గం వారితో అకారణ వివాదాలు కలుగుతాయి. ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చేయడం మంచిది కాదు. వ్యాపారాలలో పెట్టుబడులు అందడంలో ఆలస్యం అవుతుంది. ఉద్యోగులకు అదనపు పనిభారం తప్పదు.

వృషభం: దీర్ఘకాలిక రుణాలు ఒత్తిడి పెరుగుతుంది. ఆదాయం అంతగా కనిపించదు. స్వల్ప అనారోగ్యం సమస్యలు బాధిస్తాయి. వ్యాపారాలు అంత అంత మాత్రంగా సాగుతాయి. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు తప్పవు. కుటుంబ సభ్యులతో దైవదర్శనాలు చేసుకుంటారు.

మిథునం: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. అందరిలోనూ గౌరవ మర్యాదలు పెరుగుతాయి. విలువైన వస్తువులు సేకరిస్తారు. చిన్ననాటి మిత్రుల నుంచి శుభవార్తలు అందుతాయి. గృహమున ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారాలలో ఆశించిన లాభాలు అందుకుంటారు.

కర్కాటకం: రుణదాతల నుంచి ఒత్తిడులు పెరుగుతాయి. ఆకస్మిక ప్రయాణా సూచనలు ఉన్నవి. ఇంటా బయట అకారణ వివాదాలు కలుగుతాయి. ఆలయ దర్శనాలు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి. వ్యాపారాలు మందగిస్తాయి. ఉద్యోగులకు స్థాన చలన సూచనలు ఉన్నవి.

సింహం: సమాజంలో ప్రముఖ వ్యక్తుల పరిచయాలు కలుగుతాయి. దూరప్రాంతాల నుంచి శుభకార్య ఆహ్వానాలు అందుతాయి. ధన పరంగా ఇబ్బందులు తొలగుతాయి. వ్యాపారాల విస్తరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగస్థులకు అధికారుల నుండి శుభ వార్తలు అందుతాయి.

కన్య: వృధా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త వహించాలి. భూ వివాదాలు మానసికంగా చికాకు కలిగిస్తాయి. ఆదాయ మార్గాలు తగ్గుతాయి. వ్యాపారాలలో స్వల్ప లాభాలు అందుకుంటారు. నిరుద్యోగ ప్రయత్నాలు విఫలమవుతాయి.

తుల: నూతన పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. పాత మిత్రులను కలుసుకుంటారు. వ్యాపారస్తులకు నూతన అవకాశాలు లభిస్తాయి. ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలంగా సాగుతాయి. ఉద్యోగాలలో సహోద్యోగులతో చక్కగా వ్యవహరిస్తారు. ఆర్థికంగా పురోగతి కలుగుతుంది.

వృశ్చికం: శత్రువులు కూడా మిత్రులుగా మారి సహాయ సహకారాలు అందిస్తారు. స్థిరాస్తి కొనుగోలు యత్నాలు కలిసివస్తాయి. కుటుంబ సభ్యుల నుండి శుభవార్తలు అందుతాయి. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో శ్రమకు తగిన గుర్తింపు లభిస్తుంది.

ధనస్సు: కుటుంబ సమస్యలు చికాకు పరుస్తాయి. దూరప్రయాణాలు వాయిదా వేయటం మంచిది. స్నేహితులతో కొన్ని వ్యవహారాలలో విభేదాలు కలుగుతాయి. స్వల్ప అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. దైవదర్శనాలు చేసుకుంటారు. వ్యాపారాలలో ఆర్థిక ఇబ్బందులు కలుగుతాయి. ఉద్యోగాలలో స్థానచలన సూచనలు ఉన్నవి.

మకరం: ముఖ్యమైన పనుల్లో అవాంతరాలు తప్పవు. స్థిరస్తి విషయమై సోదరులతో వివాదాలు కలుగుతాయి. ఆకస్మిక ప్రయాణ సూచనలు ఉన్నవి. వ్యాపారాలలో భాగస్వాములతో జాగ్రత్తగా వ్యవహరించాలి. ఉద్యోగాలలో అదనపు బాధ్యతల వలనే తగిన విశ్రాంతి ఉండదు.

కుంభం: నిరుద్యోగులకు శుభవార్తలు తెలుస్తాయి. చిన్ననాటి మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. విలువైన వస్త్ర, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వ్యాపార లావాదేవీలు మరింత ఉత్సాహంగా సాగుతాయి. ఉద్యోగులకు అధికారుల అనుగ్రహం కలుగుతుంది.

మీనం: నిరుద్యోగయత్నాలలో విజయం సాధిస్తారు. విలువైన వస్తులాభాలు పొందుతారు. సమాజంలో ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో కీలక నిర్ణయాలతో ముందుకు సాగుతారు. ఉద్యోగాలలో ఆశించిన పదోన్నతులు పొందుతారు.

రుణమాఫీ చేసిన చరిత్ర మాదే

మొదటి పేజీ తరువాయి

మోదీ, కేసీఆర్ ఎవరైనా ఈ స్థాయిలో రైతులకు చేయగలరా?" అని సవాల్ విసిరారు. రైతుల కోసం తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా ఉంటాయని రేవంత్ రెడ్డి అన్నారు. "రైతు పండుగ అంటే కేవలం ఓ కార్యక్రమం కాదు, ఇది ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూపిస్తుంది," సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భారీ శుభవార్త చెప్పారు. రైతుల అకౌంట్లో మరోసారి డబ్బులు జమ చేశారు. రైతుల కోసం నిజంగా కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. బోనస్ పైసలు పడుతుంటే బీఆర్ఎస్ వాళ్ల గుండెలు అదురుతున్నాయని పాలమూరు గడ్డ రైతుల వేదికగా అన్నారు. ప్రజాప్రభుత్వం 54వేల కోట్లు రైతుల కోసం ఖర్చు పెట్టిందని అన్నారు. రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. నవంబర్ 30కి దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు. 2023 నవంబర్ 30న రాష్ట్రంలో మార్పు కోరుకుంటూ దొరల గడీలను కూల్చడానికి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేశారన్నారు. పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని చెప్పారు.వనపర్తిలో చదువుకుంటున్నప్పుడే ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నట్టు చెప్పారు. బూర్గుల రామకృష్ణారావు తరవాత సరిగ్గా 70 సంవత్సరాల తరవాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లి నుండి బయలుదేరి తెలంగాణ సీఎం అయ్యాడని అన్నారు. అనవసరమైన ఖర్చులు పెట్టడానికి ఈ అవకాశం రాలేదని అన్నారు. భట్టి విక్రమార్క సహా పార్టీలోని సీనియర్ నాయకులు పాలమూరు జిల్లా బిడ్డకు అవకాశం ఇవ్వాలని తనకు అవకాశం ఇచ్చారని అన్నారు. వాళ్లందరికీ పాలమూరు బిడ్డలు రుణపడి ఉంటారని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏం చేశారో నా కంటే మీకే ఎక్కువ తెలుసు అని అన్నారు. కేసీఆర్ అప్పుడు వరి వేసుకుంటే ఉరే అని అన్నాడని విమర్శించారు. కానీ తాము వరి వేసుకుంటే రూ.500 బోనస్ ఇస్తున్నామని, ఆ పైసలు రైతుల ఖాతాల్లో పడుతుంటే బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదురుతున్నాయని సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోదీ సిద్ధమా? ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన రాష్ట్రం ఉందా? రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తమదేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం కట్టిన అన్నడు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల చేపట్టిన అన్నాడు.కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టాడన్నారు. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అన్ని కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్కనీరు లిఫ్ట్ చేయకపోయినా కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా నీళ్లు ఇచ్చి ఈ సంవత్సరం లేకపోయినా 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండించలేదని చెప్పారు. పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా వాళ్లు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లే అని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగచర్ల రైతులకు సూచించారు. నమ్మితే నష్టపోయేది మనమే అని చెప్పారు. కుట్రలను కుతంత్రాలను తిప్పికొట్టాలని అన్నారు. అధికారుల మీద దాడులు చేయాల్సి వస్తే శ్రీశైలం, సాగర్ కట్టేవాళ్లా? అని ప్రశ్నించారు.విపక్షాల ఉచ్చులో పడొద్దని, కుటుంబాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్‌కు పోతారని, రైతు కష్టం నాకు తెలియదా? అని ఎమోషనల్ అయ్యారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులు నిర్మించి ఉద్యోగాలు తేవాలని అనుకున్నానని కానీ, లగచర్లలో గొడవ చేసి మంట పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి గిరిజనులు జైళ్లకు పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మన జిల్లాలకు ఇంతమంది మంత్రులు ఎప్పుడైనా వచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ను ఎప్పుడైనా అన్నా అని పిలిచారా.. ఆయన ఎక్కడ ఉన్నాడో ఎవ్వరికీ తెలియదని అన్నారు. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలమూరు అల్లుడని, మన ఆడబిడ్డనే ఆయన పెళ్లి చేసుకున్నారని అన్నారు. మహబూబ్ నగర్ కు ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని మంత్రివర్గాన్ని సభా వేదికగా కోరారు. మహబూబ్ నగర్ వలస జీవితాలు బాగుపడాలంటే, ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని కోరారు. 70 ఏండ్లు తమకు అన్యాయం జరిగిందని చెప్పారు. "నవంబర్ 29కి ఎంతో ప్రత్యేకత ఉంది," అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "ఏడాది క్రితం ప్రజలు నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ నది పారుతున్నా, ఇక్కడి ప్రజల కష్టాలు మాత్రం తీరలేదు. ఉపాధి కోసం ఎన్నో కుటుంబాలు ముంబై, హైదరాబాద్‌లకు వలస వెళ్ళాయి. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడు," అని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల రుణమాఫీని పూర్తిగా అమలు చేశాయా? అన్న ప్రశ్నను రేవంత్ రెడ్డి లేవనెత్తారు. "వరిని వేస్తే ఉరి వేసుకున్నట్లే" అని గత ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం వరి రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి పండుగ తెచ్చిందని చెప్పారు. "గత ప్రభుత్వం రూ.1.02 లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినా, అది మూడు సంవత్సరాలు కూడా నిలవలేదు. కానీ, ఈ ఏడాది రాష్ట్రంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించాం," అని అన్నారు.

150 కోట్ల అక్రమాస్తులు

ఏఈఈ నిఖేష్ భారీ అవినీతి!.. ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

హైదరాబాద్, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): తెలంగాణ ఏసీబీ వలకు భారీ అవినీతి తిమింగలం చిక్కింది. నీటిపారుదల శాఖ ఏఈఈ నిఖేష్ కుమార్ నివాసంలో ఏసీబీ ఏకకాలంలో సోదాలు చేపట్టింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శనివారం ఉదయం 6 గంటల నుంచి ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. నిఖేష్ ఇంటితో పాటు బంధువుల నివాసాలలో 25 నుంచి 30 చోట్ల సోదాలు జరుగుతున్నాయి. ఏసీబీ ప్రాథమిక సమాచారం ప్రకారం నిఖేష్ కుమార్ ఆస్తుల విలువ రూ.150 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అక్రమాస్తుల కేసులో ఏఈఈ నిఖేష్ కుమార్ కు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని 25 ప్రదేశాలలో ఏసీబీ దాడులు చేసింది. తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి. నిఖేష్ కుమార్ గతంలో లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ కేసులో మే నెలలో జైలు పాలయ్యారు. ఈ కేసు విచారణలో ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు గుర్తించిన ఏసీబీ దాడులు చేపట్టింది. ఏసీబీ వెలికితీసిన ఆస్తులలో ముఖ్యంగా రియల్ ఎస్టేట్ ఆస్తులు ఉన్నట్లు తెలుస్తోంది. నిఖేష్ కుమార్‌ను ఈ ఏడాది మేలో ఒక ప్రత్యేక కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. రంగారెడ్డి జిల్లా మణికొండలో బొమ్మ ఉపేంద్రనాథ్ రెడ్డి అనే ఫిర్యాదుదారుడి నుంచి ఏఈఈ నిఖేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె. భన్సీ లాల్, అసిస్టెంట్ ఇంజినీర్ కె. కార్తీక్ , సర్వేయర్ పి. గణేష్ సర్వేయర్ తో కలిసి రూ. 1,00,000 లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. మణికొండలోని నెక్నాంపూర్‌లో ఓ నిర్మాణ ప్రాజెక్టు కోసం ఎన్‌వోసీ ఇచ్చేందుకు, ఫార్వార్డ్ చేయడానికి అధికారులు రూ. 2,50,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో అప్పటికే రూ.1,50,000 అడ్వాన్స్‌గా చెల్లించగా, మిగిలిన రూ.1,00,000 అందజేస్తున్న సమయంలో ఏసీబీ దాడి చేసింది. సర్వేయర్ గణేష్ సర్వే చేయడానికి రూ. 40,000 డిమాండ్ చేసి లంచం తీసుకున్నాడు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ఏసీబీ...నిఖేష్ కుమార్ ఆస్తులపై ఆరా తీసింది. నిఖేష్ కుమార్ నివాసం, అతడి సన్నిహితుల ఇళ్లపై నిఘా పెట్టి శనివారం ఉదయం 6 గంటల నుంచి హైదరాబాద్ తో పాటు తెలుగు రాష్ట్రాలలోని 30 వరకు చోట్ల ఏసీబీ సోదాలు చేపట్టింది. ఏసీబీ సోదాల్లో భారీగా వ్యవసాయ భూములు, భవనాలు, భారీగా బంగారం, ఫామ్ హౌస్ ఇతర ఆస్తులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అక్రమాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేశారు. ఏసీబీ గుర్తించిన అక్రమాస్తుల విలువ రూ.100 –రూ.150 కోట్లు, అంతకంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని ఏసీబీ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. గండిపేట బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిఖేష్ కుమార్ అనుమతులు ఇచ్చినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గండిపేట, హిమాయత్ సాగర్, నార్సింగి, రాజేంద్రనగర్, మణికొండ పరిధిలో నిఖేష్ భారీగా అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. ఆయన పేరిట మూడు ఇళ్లు, రూ.80 కోట్ల ఫామ్ హౌస్‌లు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. రూ.లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడిన నిఖేష్ ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నారు.

రైతు'బంద్' పెట్టే కుట్ర

మొదటి పేజీ తరువాయి

బోనస్ అందించడం రైతులకు మేలు ఎట్లవుతుందో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ సగం మందికి చేసి, సగం మందికి మొండి చేయి చూపారని విమర్శించారు. ఆ తర్వాత అన్ని పంటలకు బోనస్ అని, చివరకు సన్నాళ్లకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రైతుబంధును శాశ్వతంగా రద్దు చేసే ప్రయత్నం మొదలుపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధును బందు చేస్తారని కేసీఆర్ గారు ముందే హెచ్చరించారని గుర్తుచేశారు. అనుకున్నట్టే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నదని చెప్పారు. రైతు భరోసా వస్తదని ఎదురుచూస్తున్న రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు మోసపోయినట్లేనా అని ప్రశ్నించారు. రైతులను విజయవంతంగా మోసం చేసినందుకు రైతు పండుగ నిర్వహిస్తున్నావా రేవంత్ రెడ్డి అని నిలదీశారు. మేనిఫెస్టోలో చెప్పి, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక దగా చేసినందుకు విజయోత్సవాలా రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. రైతుల బతుకులు మార్చేందుకు కేసీఆర్ తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని నిలిపివేసే కుట్రను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని చెప్పారు. శనివారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించే కార్యక్రమంలో రైతు బంధు అమలుపై స్పష్టత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వానకాలం రైతుబంధుతో పాటు, యాసంగికి పంట పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బంగ్లాలో ఇస్కాన్ అకౌంట్లు ఫ్రీజ్

ఢాకా, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): ఇస్కాన్‌తో లింకున్న 17 అకౌంట్లను 30 రోజుల పాటు ఫ్రీజ్ చేయాలని బంగ్లాదేశ్ అధికారులు ఆదేశించారు. మాజీ సభ్యుడు చిన్మయ్ కృష్ణదాస్‌ను దేశద్రోహం కింద అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్సియస్‌నెస్‌ను బ్యాన్ చేయాలని దాఖలైన పిటీషన్‌ను బంగ్లాదేశ్ హైకోర్టు కొట్టివేసింది. ఇస్కాన్‌కు చెందిన బ్యాంక్ అకౌంట్లను సీజ్ చేయాలని కోరుతూ వివిధ బ్యాంకులను బంగ్లాదేశ్ ఫైనాన్సియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ ఆదేశించింది. అక్టోబర్ 30వ తేదీన కృష్ణదాస్‌తో పాటు మరో 19 మందిపై చాటోగ్రామ్ కొత్వాల్ పోలీసు స్టేషన్‌లో దేశద్రోహం కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. చాటోగ్రామ్ మార్కెట్ ప్రాంతంలో హిందువులు ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఢాకాలోని హజ్రత్ షాజలాల్ ఎయిర్‌పోర్టులో దాస్‌ను అరెస్టు చేశారు. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించారు.

ట్రేసబిలిటీ రూల్.. నేటి నుంచి ట్రాయ్ కొత్త నిబంధనలు అమలు

హైదరాబాద్, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): ప్రతి నెల ప్రారంభంలో ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంటుంది. అవి ధరలు పెంపు లేదా తగ్గింపు అవ్వచ్చు. ఏదైనా నిబంధనలు, పాలసీలు, రూల్స్ మార్పులు ఇలా ఏదైనా అవ్వచ్చు. కానీ కీలక మార్పులు మాత్రం పక్కాగా ఉంటాయి. ఈ ఏడాది ఆఖరి నెలలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. కొన్ని అంశాలకు సంబంధించిన నిర్ణయాలను కొత్త నెల ప్రారంభం రోజునే అమలులోకే వస్తాయి. అయితే వచ్చే నెల కోసం పలు ఆర్థిక అంశాలపై కీలక మార్పులు చోటు చేసుకోబోతున్నాయి.దేశీయ టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ డిసెంబర్ 1 నుంచి కొత్త రూల్స్ తీసుకొస్తోంది. అదే 'ట్రేసబిలిటీ రూల్' దీని ద్వారా ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్ వంటి వాటిని అరికట్టేందుకు కమర్షియల్ మెసేజ్‌లను గుర్తించేందుకు కొత్త ఓటీపీ ట్రేసబిలిటీ రూల్‌లు తీసుకొస్తోంది. ఇకపై ఏపీకే ఫైల్స్ , మోసపూరిత మెసేజ్‌లు రాకుండా టెలికాం సంస్థలు వాటిని నిరోధిస్తాయి. అయితే, ఈ కొత్త రూల్స్ ద్వారా బ్యాంకింగ్ వంటి ముఖ్యమైన లావాదేవీల ఓటీపీలు ఆలస్యమవుతాయనే ఆందోళన పెరిగింది. కానీ, ట్రాయ్ నిభందనలకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకుంటామని, మీ సేవలు ఆలస్యం కాకుండా చూస్తామని స్పష్టం చేసింది. దీనితో ఫేక్ ఓటీపీలు రాకుండా ప్రజలు మోసపోకుండా ఉండడానికే ఈ కొత్త రూల్ తీసుకొచ్చారు. ఆధార్ అప్‌డేట్ చాయాలంటే రూ.50 చెల్లించాలి. అది కేవలం గడువు తేదీ దాటితే, ఇటీవల యుఐడీఐ ఆధార్ కార్డులో వివరాలను ఉచితంగా అప్డేట్ చేసుకోమని చెప్పింది. అందుకోసం డిసెంబర్ 14వ తేదీ వరకూ గడువుని ప్రకటించింది. గడువు తేదీ లోపు ఆధార్ కార్డులో పేరు, అడ్రస్, చిరునామా వంటి వివరాలను ఫ్రీగా చేసుకోవచ్చు. కానీ తేదీ దాటితే ఈ ఉచిత అప్‌డేట్ ఆప్షన్ పోతుంది. ఆ తర్వాత ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ.50 ఆపైన చెల్లించాల్సి వస్తుంది. కాబట్టి తొందరగా అప్‌డేట్ చేసుకోమని యుఐడీఐ చేప్తోంది. ప్రతి ఏటా ఒక వ్యక్తి లేదా సంస్థ ఆదాయాన్ని, వ్యయాలను, పన్నులను మూడవ వర్గీకరణలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలి. ఈ ప్రక్రియ ద్వారా, ప్రతి వ్యతిరేక ఆదాయాన్ని ప్రకటించడం, పెట్టుబడులు మరియు ఖర్చులను గణించడం, తద్వారా వారి ఆదాయ పన్నును సరిగ్గా చెల్లించడం జరుగుతుంది. ఇది ఒక పన్ను చెల్లింపుదారుని ఆర్థిక స్థితిని అంచనా వేయడానికి ప్రభుత్వానికి ఉపయోగపడుతుంది. ఐటీ రిటర్న్‌ను సరిగ్గా సమయానికి ఫైల్ చేయడం అత్యంత ముఖ్యం, ఎందుకంటే ఆలస్యం అయినా, లేదా తప్పుగా ఫైల్ చేసినా, దానికి జరిమానాలు, పన్ను తిరిగి పొందడంలో ఇబ్బందులు లేదా ఇతర పరిమితులు వచ్చే అవకాశం ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఐటీఆర్ దాఖలు చేసేందుకు డిసెంబర్ 31 వరకు ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ గడువు ఇచ్చింది. దీనినే బిలేటెడ్ ఐటీ రిటర్న్స్ అంటారు. పెనాల్టీతో ఫైల్ చేసేందుకు అవకాశం ఇచ్చారు. ఆ తర్వాత అయితే ఫైల్ చేయడానికి లేదు. ఫైల్ చేయనివారు చట్టపరమైన చర్యలు ఎదుర్కోవలసి ఉంటుంది.

TRAI

డీప్‌ఫేక్‌ను అడ్డుకోవాల్సిందే

డీప్ ఫేక్ ల వల్ల విపరిణామాలు.. చెడు కోసం ఏఐ టెక్నాలజీ వినియోగం

సెలెబ్రిటీల పరువు తీయడానికి వాడకం

కొందరి లక్ష్యంగా సోషల్ మీడియాలో దాడులు

ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి

డేటా సైన్స్ సమిట్‌లో కీలక అంశాలు

హైదరాబాద్, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): మారిన టెక్నాలజీతో పాటు మోసాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించుకొని డీప్ ఫేక్ వీడియోలను రూపొందిస్తూ కొందరు ఫేక్ వీడియోలను తయారు చేస్తున్నాయి. అయితే ఇలాంటి వీడియోలను అడ్డుకునే అవసరం వచ్చిందని ప్రముఖ పాత్రికేయుడు, ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి చెప్పుకొచ్చారు.ఏ ఫేక్ ల వల్ల విపరిణామాలు చోటు చేసుకుంటున్నాయని, మంచి కోసం ఉపయోగించాల్సిన ఏఐ టెక్నాలజీలను చెడు కోసం వినియోగిస్తున్నారని ప్రముఖ పాత్రికేయుడు, ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో డేటా సైన్స్ సమిట్ కార్యక్రమంలో మాట్లాడారు. ఐపీఎస్ అధికారులు, ప్రొఫెసర్లు, ఏఐ నిపుణులు నవంబర్ 29న నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్నికల సమయంలో ప్రత్యర్థులను దెబ్బతీయడం కోసం డీప్ ఫేక్ లను ఉపయోగిస్తూ ఉన్నారని, ఏఐ ద్వారా ముఖాలను మార్చడం, సెలెబ్రిటీల వాయిస్ తో ఇతర వ్యాఖ్యలు చేసేలా ఏఐ ద్వారా సృష్టించడం జరుగుతూ ఉన్నాయన్నారు సుధాకర్ ఉడుముల. సినీ నటుల దగ్గర నుంచి రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యాపారులు, ఎవరినైనా సరే ఈ డీప్ ఫేక్ ల ద్వారా ఫేక్ వార్తలను సృష్టించడం వీలవుతుంది. ఒకప్పుడు డీప్ ఫేక్ లను గుర్తించడం కాస్త సులువుగా ఉండేది.. కానీ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ, సాఫ్ట్ వేర్ కారణంగా ఏది డీప్ ఫేక్, ఏది ఒరిజినల్ అని కనుగొనడం కష్టంగా మారిపోతోంది. ఏఐని మంచి కోసం ఉపయోగించకుండా చెడు కోసం ఉపయోగిస్తూ ఉండడమే ఈ పరిణామాలకు కారణమవుతోందన్నారు. సెలెబ్రిటీల పరువు తీయడానికి, కొందరిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో దాడులు చేయడానికి, మతాల

మధ్య చిచ్చు పెట్టడానికి ఈ డీప్ ఫేక్ లను ఉపయోగిస్తూ ఉన్నారు. డేటా సైన్స్ సమ్మిట్‌ను బ్రిటిష్ డిప్యూటీ కమిషనర్ గారెత్ ఓవెన్ ప్రారంభించారు. కీనోట్ స్పీకర్ గా లారా బాల్డ్విన్, దక్షిణాసియా సైబర్ లీడ్, బ్రిటిష్ హై కమిషన్ వ్యవహరించారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ మదన్ పిల్లుట్ల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డీప్ ఫేక్ వీడియోలు సోషల్ మీడియా నుండి మెయిన్ స్ట్రీమ్ మీడియాలోకి వచ్చేయడం కూడా ఆందోళన కలిగిస్తోంది. దీనిపై ప్రముఖ సోషల్ మీడియా సంస్థలు ఫేస్ బుక్, ఎక్స్, ఇంస్టాగ్రామ్, యూట్యూబ్ కూడా చర్యలకు ఉపక్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సోషల్ మీడియా సైట్స్ 'ఇన్ బిల్ట్ డీప్ ఫేక్ డిటెక్షన్ అల్గారిథమ్' ను తీసుకుని వస్తే వీటిని కట్టడి చేయడం సులభం అవుతుంది. సోషల్ మీడియా ద్వారా ఈ డీప్ ఫేక్ వీడియోలు ఎక్కువగా వ్యాపిస్తున్నాయి కాబట్టి బాధ్యత తీసుకోవాల్సింది కూడా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లదే. ఏఐ ని రెగ్యులేట్, ఎడ్యుకేట్, డిటెక్ట్ విషయంలో సమిష్టి కృషి అవసరం. భారతదేశంలో తప్పుడు సమాచార వ్యాప్తిని అడ్డుకోవడం కోసం ఫ్యాక్ట్ చెకర్లు మిస్ ఇన్ఫర్మేషన్ కాంబాట్ అలయెన్స్ ను స్థాపించారు. ఇందులో భాగంగా డీప్ ఫేక్ అనాలసిస్ యూనిట్ ను కూడా తీసుకొచ్చారు. ఎవరికైనా డీప్ ఫేక్ మీద అనుమానాలు ఉంటే ఈ యూనిట్ కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చు. భారత్ లో ఫ్యాక్ట్ చెకింగ్ కు సరైన తోడ్పాటును అందించడం లేదు. మీడియా లిటరసీలో భాగంగా డీప్ ఫేక్ అంటే ఏమిటి, అవి ఎలాంటి ప్రమాదాలకు కారణమవుతాయి లాంటి వివరాలను అందించే కార్యక్రమాలను ప్రభుత్వాలు చొరవ తీసుకుని ఏర్పాటు చేయాల్సిన అవసరం కూడా ఉంది. లావోస్, కంబోడియా లాంటి దేశాల్లో కూర్చొని భారతదేశంలోని పిల్లలు కిడ్నాప్ అయ్యారు, డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కున్నారు అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. సైబర్ నేరగాళ్లు డీప్ ఫేక్ ఆడియో, వీడియోలను వాడుతూ మోసాలకు తెగబడుతూ ఉన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. డీప్ ఫేక్ లు ఎన్నో మోసాల్లో భాగమయ్యాయి, మీడియాలోకి చొచ్చుకొస్తున్నాయి. ఎన్నికల ఫలితాలను మార్చే ప్రమాదం కూడా ఉంది. డీప్ ఫేక్ లను వాడి అసభ్యకరమైన వీడియోలను కూడా సృష్టిస్తున్నారు. ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ ద్వారా మన వీడియోలను ఎవరైనా డీప్ ఫేక్ చేశారా అని కూడా తెలుసుకోవాల్సిన దౌర్భాగ్యం మనకు వచ్చింది. ముఖ్యంగా మహిళలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. చాలా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. డీప్ ఫేకింగ్ రాబోయే రోజుల్లో ఇది మరింత తీవ్రమవుతుంది. ఆర్థికంగా కూడా చాలా ఎంతో మందికి ఇబ్బందులు ఎదురవుతాయి. డీప్ ఫేక్ కారణంగా అటు మంచి, ఇటు చెడు.. రెండూ ఉన్నాయి. రజనీకాంత్ హీరోగా నటించిన వేట్టయాన్ సినిమాలో మలేషియా వాసుదేవన్ పాడినట్లుగా ఏఐ ద్వారా సృష్టించారు. ఇది వాసుదేవన్ కుటుంబం అంగీకారంతో జరిగింది. కానీ అన్ని సందర్భాల్లో ఇలాగే ఉండదు. కొందరు దురుద్దేశపూరితంగా కూడా వ్యవహరించే అవకాశం ఉంది. మంచి ఉద్దేశ్యంతో చేస్తే ఎలాంటి తప్పు లేదని గుర్తుంచుకోవాలి. ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలో ఏఐ ద్వారా ఎన్నో సంచలనాలు సృష్టించవచ్చు. ఏఐను ఉపయోగించడంలో ప్రవర్తనా నియమావళి చాలా ముఖ్యం. ఏఐ మేకర్స్ కూడా ఇన్ బిల్ట్ డిటెక్షన్ ను తీసుకుని రావాలి. మీడియాకు చెందిన వారికి కూడా వీటిపై సరైన అవగాహన కల్పించాలి. డీప్ ఫేక్ విజువల్స్ ఉండే లోపాలను ప్రతి ఒక్కరూ గుర్తించేలా అవగాహన తీసుకుని రావాలి. హైవ్, హియా వంటి డీప్ ఫేక్ టూల్స్ గురించి తెలియజేయాల్సి ఉంటుంది. సోషల్ మీడియా దిగ్గజాలు, ప్రభుత్వాలు, ఫ్యాక్ట్ చెకర్స్ కలిసి పోరాటం చేస్తేనే డీప్ ఫేక్ తో సమస్యలను అడ్డుకోడానికి వీలవుతుంది.

విభజన హామీల అమలులో కేంద్రం విఫలం

కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చర్యలు శూన్యం: దాస్యం

వరంగల్, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి) : విభజన చట్టం హామీల అమలులో కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ బదులు కేంద్రం వ్యాగన్ ఫ్యాక్టరీకి అనుమతించిందని విమర్శించారు. వ్యాగన్ ఫ్యాక్టరీ తమవల్లే వచ్చింద ని కాంగ్రెస్ నేతలు ప్రగల్భాలు పలుకుతు న్నారని మండిపడ్డారు. కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదన్నారు. వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటులో హస్తం పార్టీ పాత్ర శూన్యమని చెప్పారు. వరంగల్ ఖాజీ పేటలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 'విభజన చట్టంలో ఉ మ్మడి వరంగల్ జిల్లాకు కేంద్రం పలు హామీలు ఇచ్చింది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీకి హామీలు ఇచ్చింది. అయితే వాటి అమలులో కేంద్రంలోని బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైంది. కోచ్ ఫ్యాక్టరీకి బదులు వ్యాగన్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తు న్నది. కోచ్ ఫ్యాక్టరీ అవసరం లేదని పార్ల మెంటులోనే కేంద్రం వెల్లడించింది. మహా రాష్ట్రలో ఎన్నికలు ఉండటంతో లాతూరుకు కోచ్ ఫ్యాక్టరీని ఇచ్చారు. దగ్గరలో ఉన్న విజయవాడ, గుంటూరుకు రైల్వే డివిజన్ ఇచ్చారు. కాజీపేటను రైల్వే డివిజన్ చేయాలని అడిగితే మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ జంక్షన్ పరిధిలో రైల్వేకు అత్యధిక ఆదాయం వస్తున్నది. ఇందిరాగాంధీ హయాంలోనే కాజీపేట రైల్వే డివిజన్ అంగీకరించారు. ఇక్కడ వ్యాగన్ ఫ్యాక్టరీకి కేసీఆర్ 160 ఎకరాలు కేటాయించారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాటం కొనసాగిస్తాం. విభజన చట్టంలోనే కేసీఆర్ కోచ్ ఫ్యాక్టరీ హామీ పెట్టించారు. కాగా, వ్యాగన్ ఫ్యాక్టరీ తమ వల్లే వచ్చిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అయితే కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదు. వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటులో కాంగ్రెస్ పాత్ర ఏమీలేదు. నగరంలోని బోడగుట్టలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి. దీనికి అయ్యే రూ.10 కోట్ల ఖర్చులో రాష్ట్రం నుంచి రూ.5 కోట్లు ఇస్తామని గత ప్రభుత్వం తెలిపింది. కాజీపేటలో రూ.50 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించాం. ఈ ప్రాంతం అభివృద్ధికి భారీగా నిధులు ఖర్చు చేశాం. స్థానికులకు 60 శాతం ఉద్యోగాల కోసం పోరాడుతాం. చిరు వ్యాపారులకు రైల్వే స్థలంలో స్టాల్స్ నిర్మించాలి. దత్తాత్రేయ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని విమర్శించారు.

టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

హైదరాబాద్,నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మొదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో 'సెల్ఫీ ఆఫ్ సక్సెస్' పేరుతో ఆయన ఇంగ్లిష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.

మెట్రో ప్రయాణికులకు భారీ శుభవార్త

నేటి నుంచే మూడు నెలల కాలానికి ఆఫర్లు

శీతాకాలంలో మెట్రోకు పెరిగిన ఆదరణ

హైదరాబాద్, నవంబర్ 30 (ఋషి ప్రతి నిధి): హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజల ప్రయాణ విధానాల్లో గణనీయమైన మార్పు వచ్చింది. ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా, వేగవంతమైన రవాణా అందించాలనే లక్ష్యంతో ఎల్ అండ్ టీ సంస్థ ఈ మెట్రో ప్రాజెక్టును ప్రారంభించింది. మొదటి నుంచే మెట్రో రైలు సేవలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. అయితే, మెట్రో ప్రయా ణీకుల సంఖ్య పెరుగుతున్నా, హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య మాత్రం తగ్గడం లేదు. ఆఫీసులకు వెళ్లే వారు శీతాకాలంలో రోడ్డు ట్రాఫిక్ సమస్యలను తగ్గించుకోవడంలో మెట్రోను ఆశ్రయిస్తున్నారు. మెట్రోలో ప్రయాణం తక్కువ ఖర్చుతో పాటు ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో, రెగ్యులర్ మెట్రో ప్రయాణికులను మరింత ప్రోత్సహించేందుకు ఎల్ అండ్ టీ మెట్రో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. డిసెంబర్ 1 నుండి ఫిబ్రవరి 28 వరకు, మూడు నెలల కాలానికి ప్రయాణాలను ఆధారంగా తీసుకొని ప్రయాణికులకు ప్లాటినం, గోల్డ్, సిల్వర్ బ్యాండ్లు అందించ నున్నట్లు అధికారులు ప్రకటించారు. 51 ట్రిప్పుల కన్నా ఎక్కువగా ప్రయాణించిన వారికి ప్లాటినం బ్యాండ్ అందజేస్తారు. 36-50 ట్రిప్పుల మధ్య ప్రయాణిస్తే గోల్డ్ బ్యాండ్ ఇస్తారు. 21-35 ట్రిప్పుల ప్రయాణానికి సిల్వర్ బ్యాండ్ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మెట్రో ప్రయాణాన్ని ప్రజల రోజువారీ జీవితంలో భాగం చేయడమే ఎల్ అండ్ టీ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం. మెట్రో సేవల వినియోగం పెరిగితే, రోడ్లపై ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు.

పార్టీలకు పంచాయతీ పరీక్ష

ఫిబ్రవరిలో ఎన్నికలకు ముహూర్తం!

ఉనికి కోసం బీఆర్ఎస్ పోరాటం

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం చేస్తున్న కసరత్తు పూర్తయింది. వచ్చే ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ ముహూర్తం నిర్ణయించినట్టు పక్కా సమాచారం. అంతా అనుకున్న ట్టు జరిగితే జనవరి రెండో వారంలో షెడ్యూల్ విడుదల పుతుంది. సంక్రాంతి తర్వాత నోటిఫికేషన్ ఇచ్చి, 3దశల్లో ఎన్నికలు పూర్తిచేస్తారు. దాంతో ప్రధాన పార్టీలు రెండు నెలల్లో జరిగే స్థానిక సమరానికి సిద్ధమవుతున్నాయి. రాష్ట్రం లోని మూడు ప్రధాన పార్టీల కు ఈ ఎన్నికలు అగ్నిపరీక్ష. నగారా మోగగానే అవి మళ్లీ ప్రజల్లోకి వెళ్లబోతున్నాయి. నిరుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ ఏడాది జరిగిన లోకసభ ఎన్నికల్లో బీజేపీ ఊహించని ఫలితాలు సాధించగా..భారత రాష్ట్ర సమితి మాత్రం చావు దెబ్బతిన్నది. ప్రస్తుతం బీఆర్ఎస్ ఉనికి కోసం పోరాడుతోంది. తన బలాన్ని తిరిగి కూడగట్టుకు నే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా కలుగు తోంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటిన బీఆర్ఎస్ పట్టు నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్‌లో సత్తాచాటిన గులాబీ పార్టీ.. గ్రామీణప్రాంతాల్లోనూ తమ బలం తగ్గలేదని నిరూపిం చుకునేందుకు ఇది గొప్ప అవకాశం. అసెంబ్లీ, పార్ల మెంట్ ఎన్నికల్లో ఓటమి భారాన్ని స్థానిక సంస్థల్లో దించుకోవాలన్న వ్యూహంతో ఉంది బీఆర్ఎస్. ఇక పాలక కాంగ్రెస్ స్థానిక సంస్థల్లోనూ సత్తా చాటాలనుకు ంటోంది. రుణమాఫీ కార్యక్రమంతో పాటు సంక్షేమ పథకాలు, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కలిసొస్తాయన్న ధీమాతో ఉంది. అధికారంలోకి రాగానే స్థానికసంస్థల్లో పట్టుకోసం ప్రయత్నిస్తున్న కాంగ్రెస్.. వచ్చే ఎన్నికలను సవాల్‌గా భావిస్తోంది. ఇవి రేవంత్‌రెడ్డి ఏడాది పాలనకు రెఫరెండం లా మారబోతున్నాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బలం పుంజుకున్న బీజేపీకి కూడా స్థానికసంస్థలు సవాలుగా మారబోతున్నాయి. క్షేత్రస్థాయిలోనూ బలం ఉందని నిరూపించుకోవా లంటే స్థానిక సంస్థల్లో కూడా సత్తా చాటాల్సి ఉంటుంది. ఒకరికిద్దరు కేంద్రమంత్రులున్నా పార్టీ రాష్ట్ర సారథిపై నాయకత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. స్థానిక సంస్థల ఎన్నికల పక్రియ మొదలుకావటంతో త్వరగా కొత్త అధ్యక్షుడెవరో తేలిస్తే ఎన్నికలకు సిద్ధంకావచ్చంటోంది ఆ పార్టీ కేడర్. మొత్తానికి తొమ్మిదినెలల గ్యాప్ తర్వాత మళ్లీ తెలంగాణలో ఎన్నికల హడావుడి మొదలుకాబోతోంది. గల్లీదాకా పార్టీజెండా ఎగిరే ఎన్నికలు కావటంతో మూడు ప్రధానపార్టీలకూ అత్యంత కీలకం కాబోతున్నాయి. ప్రస్తుతం, ప్రత్యేక అధికారులు గ్రామ పాలనను చూస్తున్నారు. దాంతో కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయి. కులగణన తర్వాత లోకల్ బాడీల్లో బీసీల రిజర్వేషన్లు పెంచి పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. దాని ప్రకారం కులగణన పక్రియలో భాగంగా సర్వేను దాదాపు పూర్తి చేసింది. బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను నియమించగా.. జిల్లాల్లో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తోంది. ఈ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి బీఆర్ఎస్, బీజేపీని క్షేత్ర స్థాయిలో ఖతం చేయాలన్న వ్యూహంతో సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా సాధ్యమైనన్ని ఎక్కువ స్కీమ్స్ ను అమలు చేయాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా రైతు భరోసా సాయం, పెన్షన్లను పెంచాలని భావిస్తున్నట్లు సమాచారం. మరో వైపు మహిళలకు నెలకు రూ.2500 అందించే స్కీమ్ ను సైతం అమలు చేయాలని రేవంత్ సర్కార్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇందుకోసం నిధుల సమీకరణ, గైడ్ లైన్స్ రూపకల్పనపై అధికారులు ఫోకస్ పెట్టినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పథకాల లబ్దిదారుల ఓట్లలో స్థానిక సంస్థలపై కాంగ్రెస్ జెండా ఎగర వేయాలన్నది ప్రభుత్వ ఎ÷-లాన్ గా తెలుస్తోంది. రాష్ట్రంలో 32 జిల్లాలు, 538 మండలాల పరిధిలో 12,867 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా పంచాయతీల్లో మూడు విడతలుగా ఎన్నికలు జరిపేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,67,33,584 ఓటర్లు ఉండగా.. అందులో పురుష ఓటర్లు 82,04,518 మంది, మహిళా ఓటర్లు 85,28,573 మంది, ట్రాన్స్ జెండర్స్ ఓటర్లు 493 మంది ఉన్నారు. ఒక దశలో నాలుగు వేల పంచాయతీల చొప్పున మూడు దశల్లో ఎన్నికలు పూర్తి చేయాలనుకుంటున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడినా పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది.

తుపాకీ తూటాకు మరో తెలుగు విద్యార్థి బలి

ఖమ్మం, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): అమెరికాలో తుపాకీ తూటాకు మరో తెలుగు విద్యార్థి బలయ్యాడు. చికాగోలో దుండగులు జరిపిన కాల్పుల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 26 ఏళ్ల సాయి తేజ అనే విద్యార్థి మరణించాడు. అతడు ఖమ్మం రూరల్ జిల్లా రామన్నపేట్‌కు చెందిన వాడిగా గుర్తించారు. సాయితేజ ఎంఎస్ చదవడానికి నాలుగు నెలల క్రితమే యూఎస్ వెళ్లినట్లు తెలిసింది. అయితే, కాల్పులకు గల కారణాలు మాత్రం తెలియరాలేదు. సాయి తేజ మరణంతో రామన్నపేట్‌లో విషాద ఛాయలు అలము కున్నాయి. కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడన్న వార్తతో అతడి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కుమారుడి మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

317 జీవోపై ప్రభుత్వం కీలక నిర్ణయం

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు త్వరలోనే శుభవార్త

హైదరాబాద్, నవంబర్ 30 (ఋషి ప్రతి నిధి): తెలంగాణలో జీవో 317 కారణంగా నష్టపోయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రేవంత్ సర్కారు త్వరలోనే శుభవార్త చెప్పే అవకాశం ఉంది. ఈ జీవో అమలుతో ఇబ్బందులకు గురైన భార్యాభర్తలు, మ్యూచువల్, అనారోగ్య కారణాలున్న ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన ఫైలుపై సీఎం రేవంత్ సంతకం చేసినట్టు సమాచారం. 317 జీవోపై ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఆ సబ్ కమిటీ మ్యూచువల్, హెల్త్ గ్రౌండ్, స్పౌజ్ ట్రాన్స్‌ఫర్లు జరపాలని కొన్ని రోజుల కిందట ప్రాథమికంగా నిర్ణయించింది. దీనికి సంబంధించిన ఫైలును సీఎం రేవంత్ రెడ్డికి పంపగా.. శుక్రవారమే దాన్ని ఆమోదించినట్టు తెలుస్తోంది. అతి త్వరలోనే దీనిపై ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన ఇటీవల సచివాలయంలో ఉపసంఘం సమావేశమైంది. స్థానికత ప్రకారం ఉద్యోగుల కేటాయింపుపై సుదీర్ఘంగా చర్చించింది. స్థానికతకు అవరోధంగా ఉన్న క్లాజ్‌లపై మంత్రులు రాజనర్సింహ, శ్రీధర్ బాబు 3 గంటలకుపైగా న్యాయ నిపుణులతో చర్చించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అభిప్రాయాలను వినతుల రూపంలో ప్రత్యక్షంగా, వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను కేబినెట్ సబ్ కమిటీ స్వీకరించింది. సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ వివిధ శాఖల ఉన్నతాధికారులతో పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించింది. తుది నివేదిక పత్రాలను రూపొందించింది. ఈ నివేదిక పత్రాలను సీల్డ్ కవర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి దామోదర రాజనర్సింహా ఇటీవల అందజేశారు.

గురుకుల బాటతో కాంగ్రెస్‌లో వణుకు

విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకే బాట

నాణ్యమైన భోజనం అందక రోడ్లపైకి విద్యార్థులు: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే గురుకుల బాట కార్యక్రమం చేపట్టామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమంతో కాంగ్రెస్‌కు వణుకు మొదలైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో దాదాపు ఏడాదిగా విద్యాశాఖకు మంత్రి లేరని, సంక్షేమ శాఖకు మంత్రి లేదరని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గురుకులాలు ప్రమాదపుటంచులో ఉన్నాయన్నారు. నాణ్యమైన భోజనం కోసం విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖను తెలంగాణ ప్రజలు గతంలోనే తిరస్కరించారని చెప్పారు. మహిళలపై చేసిన ఆరోపణలకు కేసు పెట్టాలని కోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. ఆమెకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదన్నారు. గతంలో ఐపీఎస్ అధికారిగా ఉన్న తనకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చిందన్నారు. ఏడేండ్ల సర్వీస్ వదిలేసి విద్యార్థుల కోసం రాజకీయాల్లో వచ్చానని చెప్పారు. తాను విద్యార్థులకు కలుషిత ఆహారం పెడుతున్నానని సురేఖ చెప్పారని, ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ చేశారు. తనపై ఆరోపణలకు ఆధారాలు ఉంటే సీబీఐ విచారణకు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను విధ్వంసం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. ఇది రేవంత్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర అన్నారు. సీఎం రేవంత్ నయా దేశ్‌ముఖ్ అని దుయ్యబట్టారు. గురుకులాలు, కేజీబీవీలు, ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లలో చదివేవాళ్లంతా పేద బడుగు, బలహీన వర్గాల పిల్లలని తెలిపారు.

తెలంగాణలో చివరి దశకు

కుటుంబ సర్వే

వివరాలను రహస్యంగా ఉంచుతున్న అధికారులు

హైదరాబాద్, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఉపాధి, విద్య, ఆర్థిక, రాజకీయ, కులగణన తుది దశకు చేరుకుంది. ఏ రోజుకు ఆ రోజు ఎన్యుమరేటర్లు ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం వాటిని ఆన్‌లైన్లో పొందుప

64 లక్షల పింఛన్లు

పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదే.. 5 నెలల్లో రూ.18వేల కోట్లు పంపిణీ చేశాం

3 నెలలకోసారి పింఛను తీసుకునే సౌకర్యం కల్పించాం

ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నా

రాయలసీమను రతనాల సీమగా మార్చుతా

రాయదుర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం'

హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు ఖర్చు పెట్టం

రాయలసీమలోని ప్రాజెక్టులకు

రూ.12,500 కోట్లు కేటాయించాం

గంజాయి, డ్రగ్స్‌పై కఠిన చర్యలు ఉంటాయి

ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ అందిస్తాం

ఎక్కడ అవినీతి జరిగినా ఆయా అధికారులపై చర్యలు

నేమకల్లులో పింఛన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు

నేమకల్లు, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో ఇంటింటికి పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. వితంతువు రుద్రమ్మ ఇంటికెళ్లిన సీఎం ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. అనంతరం రుద్రమ్మకు స్వయంగా సీఎం పెన్షన్ అందించారు. ఇల్లు లేదని రుద్రమ్మ చెప్పడంతో వారికి వీలైనంత త్వరగా స్థలం కేటాయించి ఇల్లు కట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేమకల్లులో దివ్యాంగురాలు భాగ్యమ్మ ఇంటికి సీఎం చంద్రబాబు వెళ్లారు. భాగ్యమ్మ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భాగ్యమ్మకు దివ్యాంగ పింఛను 15 వేల రూపాయలను అందించారు. నేరుగా ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి పెన్షన్ అందించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు తమ గ్రామానికి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.పింఛన్ల పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో సీఎం మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదేనని తెలిపారు. పింఛన్ల కింద 5 నెలల్లో రూ.18వేల కోట్లు ఇచ్చామని పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇచ్చామని తెలిపారు. పింఛను 3 నెలలకోసారి తీసుకునే సౌకర్యం కల్పించామని అన్నారు. లబ్ధిదారుల్లో కూలీలు, కార్మికులు ఉన్నారనే ఇలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతపురం జిల్లా అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. రాయదుర్గం వెనకబడిన ప్రాంతమని ఈ నియోజకవర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు, రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టామని సీఎం వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కష్టపడి పనిచేసి సంపద పెంచి పేదలకు పంచుతామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 50 లక్షల మంది గ్యాస్ బుక్ చేసుకున్నారని సిలిండర్‌కు చెల్లించిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్లు ఇసుక దొరక్క లక్షల మంది కూలీలు ఉపాధి కోల్పోయారని ఇక ఇసుక విషయంలో ఎవరు అడ్డువచ్చినా ఊరుకునేది లేదని చంద్రబాబు అన్నారు.నా విజన్ వల్ల దేశంలోనే నెంబర్‌వన్ నగరంగా హైదరాబాద్ తయారైందని సీఎం అన్నారు. 2047 నాటికి దేశంలోనే ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారాలన్నారు. ప్రపంచాన్ని శాసించే శక్తియుక్తులు మన పిల్లలకున్నాయని, పిల్లలను చదివించాలి, వారిలో నైపుణ్యాలు పెంచాలని సూచించారు. స్థానిక సంస్థల్లో పోటీకి పిల్లల నియంత్రణ చట్టం తీసేశామని తెలిపారు. చదువుకున్న యువతే మన రాష్ట్రానికి పెద్ద ఆస్తి అని చంద్రబాబు అన్నారు. గతంలో నాసిరకం మద్యంతో విచ్చలవిడిగా దోచుకున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. మత్తుపదార్థాల నిర్మూలనకు ఈగల్ పేరుతో డేగకన్ను ఉంచామని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ విషయంలో కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, గంజాయి మాఫియా లేకుండా చేస్తామని సీఎం అన్నారు. రేషన్ బియ్యం కొని విదేశాలకు అమ్ముతున్నారని అలాంటి అక్రమ వ్యాపారులపై కఠినచర్యలు ఉంటాయని అన్నారు.ప్రతి గ్రామంలో సోలార్ ప్యానళ్లు పెరగాలని ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇస్తామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏ గ్రామం చూసినా పరిశుభ్రంగా కనిపించాలని చెత్తాచెదారంతో కనిపించకూడదని అన్నారు. రాయదుర్గంలో ఇంటింటికీ తాగునీరు అందిస్తామని, కణేకల్, బొమ్మనహాళ్‌లో ఇసుక మేటలు పెరగకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎక్కువమందికి ఉపాధి ఇచ్చే పరిశ్రమలకు ఎక్కువ రాయితీ ఇస్తామని తెలిపారు. ఐదు నెలల్లోనే రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని అవి వస్తే వస్తే 4 లక్షల మందికి ఉపాధి వస్తుందిని సీఎం చంద్రబాబు వివరించారు.ఎక్కడ అవినీతి జరిగినా ఆయా అధికారులపై చర్యలు తప్పవని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఇంటికివచ్చి ఇచ్చారా లంచం అడిగారా అని ప్రజలను అడుగుతామని అన్నారు. అభిప్రాయాలు చెప్పేటప్పుడు ప్రజలు వాస్తవాలే చెప్పాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిత్యం పనిచేస్తామని తెలిపారు. బిందు, తుంపర సేద్యానికి మళ్లీ ప్రాధాన్యత ఇస్తామని సీఎం తెలిపారు.

ఆదిలక్ష్మి అలంకారంలో పద్మావతి అమ్మవారు

అమరావతి, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): తిరుచానూరు కార్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మూడో రోజు ఉదయం పద్మావతి అమ్మవారి ముత్యపుపందిరి వాహనంపై ఆదిలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముత్యాలు అలిమేలుమంగకు అత్యంత ప్రీతిపాత్రమైనవని వేద పండితులు తెలిపారు. తెల్లని చల్లని ముత్యపు పందిరిపై ఊరేగుతున్న అలమేలుమంగను సేవించిన భక్తులకు తాపత్రయాలు తొలిగి, కైవల్యం చేకూరుతుందని విశ్వాసమని పేర్కొన్నారు. మధ్యాహ్నం శ్రీకృష్ణస్వామి మండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం, సాయంత్రం 5.30 నుంచి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరగనుందని వెల్లడించారు. రాత్రి పద్మావతి అమ్మవారు సింహ వాహనంపై భక్తులను కటాక్షించనున్నారని వివరించారు. వాహనసేవల్లో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె శ్యామల రావు, జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఆలయ అర్చకులు బాబు స్వామి, భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

అమరావతి,నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): ఏపీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, లారీ డ్రైవర్‌కు గాయాలు అయ్యాయి. విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి గ్రామం వద్ద రహదారిపై కారు అదుపు తప్పి అవతలి రోడ్డు వైపు దూసుకెళ్లి బోల్తాపడగా అదే సమయంలో అటుగా వెళ్తున్న లారీ ఢీ కొట్టింది. కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా లారీ డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. శ్రీకాకుళం జిల్లాకు చెందిన వడ్డే అభినవ్, మణిమాల, ద్రవిడ కౌశిక్, వాహన డ్రైవర్ జయేశ్‌లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ లారీ డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

నాగార్జున వర్సిటీలో హాస్టల్ భోజనంలో పురుగులు

విచారణ కోసం ప్రత్యేక కమిటీ నియమించిన రాష్ట్ర ప్రభుత్వం

గుంటూరు, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): గుంటూరు జిల్లా ఏఎన్‌యూలో విద్యార్థినుల ఆందోళనపై నిజాలు తెలుసుకునేందుకు ముగ్గురు సభ్యులతో ప్రభుత్వం కమిటీ నియమించింది. తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి రవీంద్రారెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కోమలితో నియమించిన కమిటీ విశ్వవిద్యాలయంలో పర్యటించింది. కమిటీ సభ్యులు ఇన్?ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. వసతి గృహంలోని మెస్?లో విద్యార్థినులతో చర్చించారు. సిబ్బంది అశ్రద్ధ వల్లే విద్యార్థినులకు నాణ్యతలేని ఆహారం పెడుతున్నారని ప్రాథమికంగా గుర్తించామని విచారణ అధికారిణి సంజనా సిన్హా చెప్పారు. ఆదివారం మరోసారి కేవలం విద్యార్థినిలతో చర్చించిన తర్వాత సోమవారం ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని చెప్పారు. మరోవైపు ఈ ఘటనలో ఇద్దరు సిబ్బందిని సస్పెండ్ చేశామని వీసీ గంగాధర్ చెప్పారు. చీఫ్ కుక్, సహాయ కుక్?లను సస్పెండ్ చేశామన్నారు. అదే విధంగా బయటి నుంచి ఆహారం తెచ్చుకునేందుకే విద్యార్థినిలు ఆందోళన చేశారని వీసీ గంగాధర్ అన్నారు. ఆహారంలో పురుగులు, కప్ప వచ్చినట్లు ఆధారాలులేవని అంటూ ఒకసారి, కేవలం పురుగులు మాత్రమే వచ్చాయని మరోసారి మాట మార్చారు. శుక్రవారం విద్యార్థినిల ఆందోళనపై తమకు అనుమానాలున్నాయని చెప్పారు. కాగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఆహార నాణ్యత లోపించడంతో శుక్రవారం రాత్రి విద్యార్థులు ధర్నాకు దిగారు. దీంతో అప్రమత్తమైన జిల్లా అధికారులు నాగార్జున విశ్వవిద్యాలయంలో తనిఖీలు చేపట్టారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఇన్‌ఛార్జి ఛైర్మన్ రామ్మోహనరావు, కార్యదర్శి భరత్ గుప్తా, గుంటూరు ఆర్డీవో శ్రీనివాసులు వసతి గృహంలోని మెస్?ను వర్సిటీ వీసీ గంగాధర్, రిజిస్ట్రార్ సింహాచలంతో కలిసి పరిశీలించారు.విద్యార్థులతో అధికారులు చర్చించారు. మెస్ పరిసరాలను పరిశీలించిన అధికారులు అంతా అపరిశుభ్రంగా ఉందని గుర్తించారు. తాగునీటి ట్యాంకులో తల వెంట్రుకలు, మలినాలు ఉండటాన్ని గుర్తించిన అధికారులు, సిబ్బంది చాలా నిర్లక్ష్యంగా పని చేస్తున్నారని మండిపడ్డారు. ఇంత నిర్లక్ష్యంగా ఉద్యోగాలు చేస్తుంటే మీరేం చేస్తున్నారని వార్డెన్‌ను ప్రశ్నించారు. వాటర్ ట్యాంక్‌ను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా హాస్టల్ వార్డెన్, మెస్ ఇన్‌ఛార్జితో ఉన్నత విద్యామండలి అధికారులు మాట్లాడారు.

ఏపీలో దంచికొడుతున్న భారీ వర్షాలు

కాకినాడపై ఫెయింజల్ తుపాన్ ప్రభావం

పలు జిల్లాల్లో భారీ వర్షాలు

కోతబారిన తీరప్రాంత గ్రామాలు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి,నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): ఫెంగల్ తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. రాయలసీమ, కోస్తాంధ్రలో అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా.. నిన్న రాత్రి నుంచి నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరులో కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు పడుతున్నాయి. రోడ్లపై నీరు కూడా నిలుస్తోంది. పెన్నానదిలోకి వర్షపు నీరు పెరుగుతోంది. తిరుమలలో వర్షానికి తోడు ఈదురుగాలులు కూడా వీస్తున్నాయి. భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలి అని టీటీడీ తెలిపింది. ఇక కొన్ని జిల్లాల్లో రైతులు ఆరబెట్టిన వరి ధాన్యం వానకు తడిసిపోయింది. దాంతో వారు ఆవేదన చెందుతున్నారు. సముద్ర తీరపు ప్రాంత మత్స్యకారులు, గ్రామస్థులు నిత్యం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎక్కడ తమ ఇళ్లు, భూములు సముద్రంలో కలిసి పోతాయోనని బెంబేలెత్తిపోతున్నారు. ఫెయింజల్ తుపాన్ ప్రభావం కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరంపై తీవ్రంగా చూపింది. గత రెండు రోజులుగా సముద్రంలోని పెను మార్పులు ఏర్పడి రాకాసి అలలు తీవ్ర ప్రభావం చూపాయి. కెరటాల తాకిడికి తీర ప్రాంత గ్రామాలు కోత బారిన పడ్డాయి. విద్యుత్ స్తంభాలు, గృహాలు, చెట్లు నేలకొరిగి సముద్రంలో కలిసిపోయాయి. బాధితులు నిలవడానికి నీడ లేక రోడ్డున పడ్డారు. ప్రధానంగా ఉప్పాడ, మాయాపట్నం సూరాడ పేట, కోనపాపపేట గ్రామాలు కోత బారిన పడ్డాయి. నెల రోజుల వ్యవధిలో రెండు తుపాన్ల ప్రభావం తీర ప్రాంత గ్రామాలపై పడటంతో మత్స్యకార కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నాయి. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ప్రస్తుతం పుదుచ్చేరికి 150 కిలోమీటర్లు, చెన్నైకి 140 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. సాయంత్రానికి తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల వద్ద, కారైకాల్-మహాబలిపురం మధ్య పుదుచ్చేరి సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఈ ప్రభావంతో దక్షిణకోస్తా, రాయల సీమలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వివరించింది. తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల తీరం వెంబడి ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. 70 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో ఆకస్మిక వరదలకు అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ ప్రకటించింది. కాగా ఫెంగల్? తుపాన్?పై విపత్త నిర్వహణ శాఖ, జిల్లా కలెక్టర్లు, సీఎంఓ, రియల్ టైం గవర్నెన్స్ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అన్ని స్థాయిల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు రియల్ టైంలో అంచనా వేసి అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్టీజీ ద్వారా నిరంతర పర్యవేక్షణతో ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం పేర్కొన్నారు. అన్ని స్థాయిల్లో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని పూర్తి సమన్వయంతో పనిచేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. తుపాన్? కారణంగా ఆకస్మిక వరదలు వస్తాయనే సమాచారం నేపథ్యంలో ఆయా జిల్లాల అధికారులు డిజాస్టర్ టీంను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు ముందునుంచే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాలకు సమాయాత్తం కావాలని జిల్లా కలెక్టర్లకు సీఎం ఆదేశాలిచ్చారు. తుపాన్?పై ధాన్యం రైతులు ఆందోళనగా ఉన్నారని, నిర్దిష్టమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అన్నదాతలకు చేరవేయాలని అధికారులకు చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.



టీటీడీ కీలక నిర్ణయం

స్థానికులకు ప్రతి నెల మొదటి మంగళవారం దర్శనం

అమరావతి, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి స్థానికులకు గుడ్‌న్యూస్ తెలిపింది. టీటీడీ బోర్డు ఈనెల 18న తీసుకున్న నిర్ణయం మేరకు ఇకపై ప్రతి నెల మొదటి మంగళవారం డిసెంబర్ 3న స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించాలని నిర్ణయించింది. ఇందుల్లో భాగంగా డిసెంబర్ 1న తిరుపతి మహతి ఆడిటోరియంలో , తిరుమలలోని బాలాజీ నగర్ లోని కమ్యూనిటీ హాల్ ఉదయం 5 గంటలకు టోకెన్లు జారీ చేయనున్నట్లు ప్రకటించింది. తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి , రేణిగుంట మండలాలతో పాటు తిరుమలకు చెందిన స్థానికులు తమ ఆధార్ ఒరిజినల్ కార్డును చూపించి టోకెన్లు పొందవచ్చని అధికారులు వెల్లడించారు.

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు 10 కంపార్టుమెంట్లలో వేచి ఉండగా టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,147 మంది భక్తులు దర్శించుకోగా 23,096 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.77 కోట్లు వచ్చిందన్నారు.

ఏపీలో 88 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

రెండు నెలలది కలిపి పంపిణీ చేస్తున్న అధికారులు

సెర్ప్ రాష్ట్ర సీఈవో వీర పాండియన్ వెల్లడి

అమరావతి,నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): ఏపీ రాష్ట్రవ్యా ప్తంగా 88 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి అయ్యిందని సెర్ప్ రాష్ట్ర సీఈవో వీర పాండియన్ చెప్పారు. అనంతపురం జిల్లాలో అత్యధికంగా 93 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గత నెల పింఛను తీసుకోలేకపోయిన వారికి ఇవాళ రెండు నెలలది కలిపి చెల్లిస్తున్నామని అన్నారు. ఇలా గత నెల పించను తీసుకోలేకపోయిన వారు రాష్ట్రవ్యాప్తంగా 21,400 మంది ఉన్నారని తెలిపారు. భర్తను కోల్పోయిన వితంతువులకు వెంటనే పింఛను మంజూరు చేసేలా సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు.భర్త చనిపోయిన వారికి మరుసటి నెల నుంచే వితంతు పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. ఇతర జిల్లాల్లో పింఛన్ పంపిణీ నెట్?వర్క్? కారణంగా నిదానంగా జరుగుతోందని అన్నారు. డిసెంబర్? 1 ఆదివారం అయినందున శనివారం రాష్ట్రవ్యా ప్తంగా పింఛన్లు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సెర్ప్ సీఈవో వీర పాండియన్ వెల్లడించారు. అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో ఇంటింటికి పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. వితంతువు రుద్రమ్మ ఇంటికెళ్లిన సీఎం ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. అనంతరం రుద్రమ్మకు స్వయంగా సీఎం పెన్షన్ అందించారు. ఇల్లు లేదని రుద్రమ్మ చెప్పడంతో వారికి వీలైనంత త్వరగా స్థలం కేటాయించి ఇల్లు కట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

నారా లోకేశ్‌తో మంచు విష్ణు భేటీ

హైదరాబాద్, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): సినిమా ఇండస్ట్రీతో పాటు పలు విషయాలపై మాట్లాడుకున్నారు. అనంతరం నారా లోకేశ్ తో భేటీకి సంబంధించిన విషయాలను ట్విట్టర్ ద్వారా పంచుకున్నాడు మంచు విష్ణు. 'మై బ్రదర్, ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిశాను. ఎన్నో విషయాలపై చర్చించుకున్నాం. ఆయన పాజిటివ్ ఎనర్జీ నిజంగా అద్భుతం. మీరు మరెన్నో విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నాను. హర హర మహాదేవ' అని ట్విట్టర్ లో రాసుకొచ్చాడు మంచు విష్ణు. అయితే నారా లోకేశ్ తో ఎందుకు భేట అయ్యాడో మాత్రం క్లారిటీగా చెప్పలేదు మంచు వారబ్బాయి. ఇదిలా ఉంటే ఇప్పుడు మంచు విష్ణు హీరో, నిర్మాతగానే కాకుండా మా అసోషియేషన్ అధ్యక్షుడు కూడా. అలాగే విద్యా వేత్త కూడా. మంచు మోహన్ ప్రారంభించిన విద్యానికేతన్ విద్యాసంస్థలతో పాటు మోహన్ బాబు యూనివర్శిటీ బాధ్యతలను కూడా అతను చూసుకుంటున్నారు. ఈ క్రమంలో ఎంబీయూ పని మీదనే నారా లోకేశ్ తో మంచు విష్ణు సమావేశమయ్యారని తెలుస్తోంది. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం తన డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప సినిమాతో బిజీగా ఉంటున్నాడు మంచు విష్ణు. 'మహాభారతం' సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు.

బస్సులో యాసిడ్‌తో దాడి... ముగ్గురు ప్రయాణికులకు గాయాలు

అమరావతి,నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): ఏపీలో మహిళలపై దాడులు కలవరానికి గురి చేస్తున్నాయి. విశాఖపట్నంలో ఓ అగంతకుడు బస్సుపై యాసిడ్‌తో దాడి చేశాడు. ఈ ఘటనలో ముగ్గురు మహిళా ప్రయాణికులకు గాయాలు కాగా వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. విశాఖ కంచెరపాలెం ఐటీఐ జంక్షన్ వద్ద నిలిచి ఉన్న ఆర్టీసీ బస్సుపై గుర్తు తెలియని వ్యక్తి బస్ ఎక్కి తన వెంట తెచ్చుకున్న యాసిడ్‌తో మహిళలపై దాడి చేసి పారిపోయాడు. ఈ ఘటనలో ముగ్గురు మహిళా ప్రయాణికులపై పడిందని విశాఖ పోలీస్ కమిషనర్ తెలిపారు. గాయపడ్డ మహిళలను ఊర్వశి జంక్షన్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నామని పేర్కొన్నారు. నిందితుడిని త్వరలోనే గుర్తించి పట్టుకుంటామని తెలిపారు.

వాయు కాలుష్యం నుంచి తెరుకోని ఢిల్లీ

ఢాకా, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. దీనికి తోడు ఉష్ణోగ్రతలు కూడా పడిపోయాయి. దీంతో చలి తీవ్రతకు ఢిల్లీ వాసులు గజగజ వణికిపోతున్నారు. వరుసగా మూడోరోజు ఢిల్లీలో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇవాళ 9.8 డిగ్రీల సెల్సియస్‌తో ఈ సీజన్‌లో రెండో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఢిల్లీలో గాలినాణ్యత చాలా పేలవమైన కేటగిరీలో నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. శనివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 349గా నమోదైంది. అలిపూర్‌లో 351, బురారీ క్రాసింగ్ వద్ద 351, డీటీయూ వద్ద 377, ఐటీవో ప్రాంతంలో 328గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి. వాయు కాలుష్యంతోపాటు ఢిల్లీని పొగమంచు కమ్మేసింది. కన్నాట్ ప్రాంతం, ఇండియా గేట్, ఆనంద్ విహార్ ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇద్దరు గగనయాన యాత్రికులకు ప్రాథమిక శిక్షణ

బెంగుళూరు, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): అమెరికా అంతరిక్ష శిక్షణా కేంద్రం నాసా, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఆధ్వరంలో.. ఇద్దరు భారతీయ వ్యోమగాములు అమెరికాలో శిక్షణ పొందుతున్నారు. అయితే ఆ ఇద్దరికి చెందిన ప్రాథమిక శిక్షణ పూర్తి అయినట్లు ఇస్రో ప్రకటించింది. ప్రైమ్ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, బ్యాకప్ గ్రూపు కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణ నాయర్ .. అమెరికాలో శిక్షణ పొందుతున్నారు. ఏక్సియమ్ మిషన్ 4 కోసం ఈ ఏడాది ఆగస్టు నుంచి వాళ్లు శిక్షణలో ఉన్నట్లు ఇస్రో తెలిపింది. ఇద్దరు గగనయాత్రికుల ప్రాథమిక శిక్షణ విజయవంతంగా పూర్తి అయినట్లు ఇస్రో పేర్కొన్నది. ఆ శిక్షణ సమయంలో.. మిషన్ సంబంధిత గ్రౌండ్ ఫెసిలిటీ టూర్స్, మిషన్ లాంచ్ ఫేస్, స్పేస్‌ఎక్స్ సూట్ ఫిక్స్ చెక్స్, ఫుడ్ ఆప్షన్స్ గురించి శిక్షణ తీసుకున్నారు. స్పేస్‌ఎక్స్ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ గురించి కూడా భారతీయ వ్యోమగాములు శిక్షణ పొందారు. అంతరిక్షంలో ఏర్పడే అత్యవసర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలన్న అంశంపై తొలి దశ శిక్షణలో తెలిపారు.

కేజ్రీవాల్‌పై గుర్తుతెలియని ద్రవంతో దాడి

పాదయాత్రలో కేజ్రీవాల్ నడుస్తుండగా ఘటన

నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై ఓ వ్యక్తి లిక్విడ్‌ను చల్లాడు. పాదయాత్రలో భాగంగా ప్రజల మధ్య నుంచి అభివాదం చేస్తూ కేజ్రీవాల్ నడుస్తుండగా ఈ ఘటన జరిగింది. దీనితో అక్కడ తీవ్రమైన అలజడి ఏర్పడింది.ఫిబ్రవరిలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మాలవీయ నగర్‌లో పాదయాత్ర చేస్తున్న కేజ్రీవాల్‌పై ఒక వ్యక్తి గుర్తు తెలియని ద్రవాన్ని చిమ్మడం కలకలం సృష్టించింది. అయితే వెంటనే అప్రమత్తమైన కేజ్రీవాల్ భద్రతాసిబ్బంది ఆ వ్యక్తిని వెనక్కిలాగేశారు. కోపంతో కేజ్రీవాల్ అభిమానులు అతడిపై దాడిచేశారు. నిందితుడిని కొట్టుకుంటూ కేజ్రీవాల్‌కు దూరంగా తీసుకెళ్లారు. పోలీసులు వెంటనే ఓ తాడుతో కేజ్రీవాల్ చుట్టూ భద్రతావలయంగా ఏర్పడ్డారు. అయితే కేజ్రీవాల్‌పై లిక్విడ్ అటాక్ చేసిన నిందితుడు అదే ప్రాంతానికి చెందినవాడని సమాచారం. దిల్లీలో శాంతిభద్రతలు కేంద్రహోం శాఖ పరిధిలో ఉంటాయి. తాజా ఘటన నేపథ్యంలో బీజేపీపై ఆప్ పార్టీ తీవ్రంగా మండిపడింది. దేశ రాజధానిలో ఒక మాజీ ముఖ్యమంత్రికే భద్రత లేనప్పుడు, ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించింది. దిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని ధ్వజమెత్తింది.

ప్రాణాంతక వైరస్‌లు స్వైరవిహారం

హైదరాబాద్‌లో కలకలం రేపుతోన్న మరో వైరస్

రోజుకు 100పైగా కేసులు నమోదు

న్యూమోనియా బారిన పడుతున్న చిన్నారులు

హైదరాబాద్, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): గత కొన్ని రోజులుగా రెండు తెలంగాణలో భారీగా ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. దీంతో చలి గాలుల ప్రభావం చిన్న పిల్లల ఆరోగ్యంలో తీవ్ర సమస్యలు కలిగిస్తోంది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గడంతో, చిన్నారులు న్యూమోనియా బారిన పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో రోజూ పదుల సంఖ్యలో చిన్నపిల్లలు చేరుతున్నారు. తెలంగాణలో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. చల్లని గాలుల కారణంగా చిన్నారులు, వృద్ధులు ఎక్కువగా అనారోగ్యం బారిన పడుతున్నారు. వైద్యులు వెల్లడించిన వివరాల మేరకు.. ఇప్పటి వరకు 200కి పైగా న్యూమోనియా కేసులు నమోదవుతున్నాయన్నారు. రోజూ ఓపీ విభాగంలో 30-40 మంది పిల్లలు వస్తున్నారు. సోమ, మంగళ, బుధ వారాల్లో ఈ సంఖ్య 60కి పెరుగుతోంది. వీరిలో కొంతమందికి హెచ్ఎఫ్ఎన్‌సీ), వెంటిలేటర్ చికిత్స అవసరమవుతోందని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు వెల్లడించారు. న్యూమోనియా ప్రధానంగా బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలీంధ్రాల ద్వారా వస్తుందని వైద్యులు పేర్కొన్నారు. రెస్పిరేటరీ సిన్సిటియర్ వైరస్, స్ట్రెప్టోకోకస్, ఇన్‌ఫ్లూయింజా వైరస్ వంటి సంక్రమణల కారణంగా 0-5 ఏళ్ల పిల్లలు, 65 ఏళ్లు పైబడి వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. 6 నెలల చిన్నారులకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి. ఇది న్యూమోనియా వంటి ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో కీలకంగా పనిచేస్తుంది. లక్షణాలు: తీవ్ర జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శరీరం నీలం రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. చలి గాలుల బారిన పడకుండా ఉండేందుకు ఉన్ని దుస్తులు ధరించాలి. వేడి ఆహారం, గోరువెచ్చని నీరు తీసుకోవాలి. చలి కాలంలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వైద్యుల సూచనలు పాటించడం కీలకం. తగిన జాగ్రత్తలు తీసుకుంటే, అనారోగ్య సమస్యలను సమర్థవంతంగా నివారించవచ్చు.

తమిళనాడును వణికిస్తోన్న ఫెంగల్ తుఫాన్

కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి

భారీ వర్షాలతో చెన్నై అతలాకుతలం

భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం

9 జిల్లాలలో పాఠశాలలు, కళాశాలలకు సెలవు

9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటన

చెన్నై, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): ఫెంగల్ తుఫాన్ తమిళనాడును వణికిస్తోంది. తీరం దాటక ముందే కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది ఫెంగల్. భారీ వర్షాలతో అతలాకుతలం అవుతుంది చెన్నై. ఈ తుఫానుపై అధికారులతో సీఎం స్టాలిన్ సమీక్ష నిర్వహించారు. తుఫాను కారణంగా సహాయక చర్యలపై సీఎం అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. చెన్నై సహా ఆరు జిల్లాల్లో తుఫాన్ తీవ్ర ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ రాత్రికి చెన్నైలో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సీఎం స్టాలిన్ సూచించారు. లోతట్టుప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని సీఎం తెలిపారు. ఇప్పటికే తమిళనాడులో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తోంది.భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చెంగల్‌పట్టు, మహాబలిపురం, కడలూరులో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. తుఫాన్ భయంతో ఫ్లై ఓవర్లపై కార్ల పార్కింగ్, సబ్‌వేలను మూసివేశారు. దీంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. తుఫాన్ ప్రభావంతో సముద్రంలో అలలు ఎగిసిపడుతున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక జారీ చేసింది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి విమాన సర్వీసులను సైతం నిలిపివేశారు. ఈ నేపథ్యంలో 9 జిల్లాల పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. రేపు ఆదివారం సాధారణంగా సెలవు. 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించిన అక్కడ ప్రభుత్వం.. పరిస్థితి అలాగే ఉంటే సోమవారం కూడా సెలవు ప్రకటించే అవకాశం ఉంది. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు, మైలాడుతురై, కడలూరు, విల్లుపురం, కళ్లకురిచ్చి, రాణిపేటైలో నిరంతర వర్షాల కారణంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. అలాగే తంజావూరు జిల్లాలో కుంభకోణం, తిరువైమరుదూర్ తాలూకాలలో కురుస్తున్న వర్షాల కారణంగా పాఠశాలలకు మాత్రమే సెలవు ప్రకటించారు. అయితే తుఫాను కారణంగా పాఠశాల, కళాశాలలకు మరిన్ని సెలవులు ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. దీనిపై ఆ రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో చర్చలు జరుపుతోంది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి వెళ్లే విమాన సర్వీసులను సైతం రద్దు చేశారు. నైరుతి బంగాళాఖాతంలో తుఫాను "ఫెంజాల్" గత 6 గంటల్లో గంటకు 07 కి.మీ వేగంతో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతోంది. ఇది ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాన్ని కారైకాల్, పుదుచ్చేరి సమీపంలోని మహాబలిపురం మధ్య దాటే అవకాశం ఉందని, నవంబర్ 30 మధ్యాహ్నం సమయంలో గంటకు 70-80 కి.మీ నుండి 90 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, దాదాపు పశ్చిమ వాయువ్య దిశలో కదులుతుందని వాతావరణ శాఖ తెలిపింది. . తుఫాను తీరం దాటే సమయంలో భారీ వర్షాలు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అత్యవసర పనులకు మినహా ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లకుండా సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని అధికారులు సూచించారు. అలాగే, చెన్నై, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు, కాంచీపురం, విల్లుపురం, కళ్లకురిచ్చి, కడలూరు జిల్లాలు, రాణిపేట్, తిరువణ్ణామలై, వేలూరు, పెరంబలూరు, అరియలూరు, తంజావూరు, తిరువారూర్, మైలాడుతురై, నాగపట్నం జిల్లాలు, హేకరాయ్‌లో కొన్ని చోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే తిరుపత్తూరు, కృష్ణగిరి, ధర్మపురి, సేలం, నామక్కల్, తిరుచిరాపల్లి, పుదుకోట్టై, కరూర్ జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

వయనాడ్‌కు ప్రియాంకాగాంధీ

ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

తిరువనంతాపురం,నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): ప్రియాంకా గాంధీ ఇటీవలే కేరళలోని వయనాడ్ స్థానానికి జరిగిన లోక్‌సభ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించి పార్లమెంట్‌లోకి అడుగుపెట్టారు. రెండు రోజుల క్రితం ఎంపీగా ప్రమాణ స్వీకారం కూడా చేశారు. ఈ నేపథ్యంలో ఎంపీ హోదాలో ప్రియాంక తొలిసారి తన నియోజకవర్గం వయనాడ్‌కు వెళ్లారు. సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి శనివారం ఉదయం కేరళ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు అక్కడ ఘన స్వాగతం లభించింది. శనివారం వయనాడ్‌లో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో ప్రియాంక పాల్గొని ప్రసంగించనున్నారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. గత శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు. ఈ క్రమంలోనే గురువారం లోక్‌సభలో ఎంపీగా ప్రమాణం చేశారు.

కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు

జనవరి 13 నుంచి మహా కుంభమేళా

1,225 ప్రత్యేక రైళ్లు: రైల్వే శాఖ

ప్రయాగ్‌రాజ్, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో వచ్చే ఏడాది జరగనున్న మహాకుంభమేళాకు ఏర్పాట్లు చేస్తున్నారు. దేశ విదేశాల నుంచి భక్తులు, సాధువులు సహా దాదాపు 40 కోట్ల మంది యాత్రికులు వస్తారని అంచనా వేస్తున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు మహా కుంభమేళాను నిర్వహించనున్నారు. ఈ జాతర కోసం ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే శాఖ అధికారులు వెల్లడించారు. ప్రయాగ్ రాజ్‌కు 140 సాధారణ రైళ్లు నడుస్తూ ఉంటాయి. అయితే ఈ మహా కుంభ మేళా సమయంలో.. ఆరు ప్రధాన పండగల సమయంలో రైల్వే శాఖ 1,225 ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్లు వెల్లడించింది. ప్రయాగ్ రాజ్‌లో స్నానం చేసి అనంతరం అయోధ్య, కాశీని సందర్శించాలనుకునే యాత్రికుల కోసం ప్రయాగ్‌రాజ్, ప్రయాగ్, అయోధ్య, వారణాసి, రాంబాగ్ మొదలైన ప్రధాన స్టేషన్‌లలో ఈ రైళ్ళు ఆగే విధంగా తమ సేవలను ప్రయాణీకుల సౌకర్యం కోసం అందించే విధంగా రైల్వే సిబ్బంది ఆలోచిస్తుందని రైల్వే ప్రతినిధి తెలిపారు. చిత్రకూట్ సందర్శించాలనుకునే యాత్రికుల కోసం, ఝాన్సీ, బండా, చిత్రకూట్, మాణిక్‌పూర్, ప్రయాగ్‌రాజ్, ఫతేపూర్, గోవింద్‌పురి , ఒరాయ్‌లను కవర్ చేసే మరో రింగ్ రైలు సర్వీస్ ప్లాన్ చేసినట్లు వెల్లడించారు. ఈ 1,225 ప్రత్యేక రైళ్లలో.. 825 తక్కువ మార్గాల్లో నడప నుండగా.. 400 స్పెషల్ ట్రైన్స్ దూర ప్రాంతాల కోసం రిజర్వ్ చేసినట్లు తెలిపారు.

మహారాష్ట్ర సీఎం రేసులోకి మురళీధర్ మోహోల్?

సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం

ముంబై, నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): మహా సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది. దేవేంద్ర ఫడ్నవీస్ లేదా ఏకనాథ్ షిండేనా.. సీఎం ఎవరన్నది తేలిపోయే క్రమంలో మహాయుతి మీటింగ్ రద్దవ్వడం%౫% షిండే స్వగ్రామానికి వెళ్లిపోవడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో మహారాష్ట్ర సీఎం ఇంకా ఎవరో తేలలేదు.. కాని కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం తేదీ మాత్రం ఖరారయ్యింది. డిసెంబర్ 5వ తేదీన మహారాష్ట్ర కొత్త కేబినెట్ ప్రమాణం చేస్తుంది. ముంబై ఆజాద్ మైదాన్ వేదికగా ముఖ్యమంత్రితో పాటు కొత్త మంత్రులు ప్రమాణం చేస్తారంటూ ప్రకటన విడుదలైంది.. డిసెంబర్ 3వ తేదీన బీజేపీ శాసనసభా పక్ష సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో సీఎం ఎంపిక జరుగుతుంది. అయితే ఫడ్నవీస్‌కే సీఎం పదవి దక్కుతుందా ? లేక అనూహ్యంగా కొత్త నేతకు బీజేపీ అవకాశం ఇస్తుందా ? ఈవిషయంపై క్లారిటీ రావడం లేదు. ఈ తరుణంలో కొత్త పేరు తెరపైకి రావడం, ఆ వ్యక్తి స్వయంగా స్పందించడం హాట్ టాపిక్ గా మారింది. దేవేంద్ర ఫడ్నవీస్‌కు బదులుగా భారతీయ జనతా పార్టీ (బిజెపి) అగ్ర నాయకత్వం మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా కేంద్ర పౌర విమానయాన, సహకార శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్‌ను నియమిస్తారని సోషల్ మీడియాలో ఊహాగానాలు వ్యాపించాయి. దీనిపై వెంటనే.. మురళీధర్ మోహోల్ స్పందించారు.. (ట్విట్టర్) లో పోస్ట్ చేసిన పూణె ఎంపీ ఈ ఊహాగానాలు నిరాధారమైనవి.. కల్పితమంటూ కొట్టిపారేశారు. "సోషల్ మీడియాలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి నా పేరు ప్రకటనపై ఊహాగానాలు నిరాధారమైనవి.. కల్పితం. బిజెపి నేత, మా నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్ నాయకత్వంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడింది. మహారాష్ట్ర ప్రజలు కూడా చారిత్రాత్మకమైన తీర్పును ఇచ్చారు.." అంటూ పేర్కొన్నారు..'బీజేపీలో సోషల్ మీడియా ఊహాగానాల ద్వారా కాకుండా పార్లమెంటరీ బోర్డు ఏకగ్రీవంగా నిర్ణయాలు తీసుకుంటుంది! ఒకసారి పార్లమెంటరీ బోర్డు నిర్ణయం తీసుకుంటే, పార్టీ నిర్ణయమే మాకు సుప్రీం. అందుకే సోషల్ మీడియాలో నా పేరుపై ఊహాగానాలు అర్థరహితం." అంటూ మురళీధర్ మోహోల్ క్లారిటీ ఇచ్చారు. కాగా.. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి 230 స్థానాల్లో భారీ ఆధిక్యం సాధించింది. బీజేపీ 132 సీట్లు గెలుచుకోగా, దాని మిత్రపక్షాలు ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 57 సీట్లు, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 41 సీట్లు గెలుచుకున్నాయి. మహా వికాస్ అఘాడి కూటమి ఘోరమైన పరాజయాన్ని చవిచూసింది.. శివసేన 20 సీట్లు, కాంగ్రెస్ 16, శరద్ పవార్ వర్గం) 10 సీట్లు మాత్రమే గెలుచుకున్నాయి. చారిత్రాత్మకమైన ఫలితాన్ని పొందినప్పటికీ, ఓట్ల లెక్కింపు ముగిసిన ఏడు రోజుల తర్వాత మహాయుతి కూటమి ముఖ్యమంత్రిపై నిర్ణయం తీసుకోలేదు.



చట్టంతోనే సోషల్ మీడియా కట్టడి



తర దేశాలతో పోల్చితే మనదేశంలో సోషల్ మీడియా చట్టాలు బలహీనంగా ఉన్నాయి. సామాజిక మాధ్యమాల పట్ల ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం దీనికి ప్రధాన కారణం. ప్రత్యర్థులను దొంగ దెబ్బతీయడానికి స్వార్థపర రాజకీయ నాయకులకు సోషల్ మీడియా ఒక ఆయుధంగా మారింది. విజ్ఞానాన్ని పంచుకోవడానికి, సమాచార చేరవేతకు, ప్రభుత్వమూ ప్రజల మధ్య సంధానానికీ ఎంతో ఉపయోగపడగలిగే సోషల్ మీడియాను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. ఫోటోలను, మాటలను మార్ఫ్ చేస్తూ లేనివి ఉన్నట్లుగా, ఉన్నవి లేనట్లుగా కల్పించడం చేస్తున్నారు. ఫోటోల మార్ఫింగ్, ఫోన్ ట్రాపింగ్‌ల కారణంగా వందల సంఖ్యలో కుటుంబాలు విచ్ఛిన్నం కావడమే గాక అనేకమంది మధ్యంతరంగా జీవితాలను ముగిస్తున్నారు. ఎలక్ట్రానిక్/ కంప్యూటర్ రంగంలో రోజురోజుకీ చోటు చేసుకొంటున్న మార్పులను ప్రజల కంటే ముందు మోసగాళ్ళూ, సంఘ విద్రోహులూ అందిపుచ్చుకుంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల అమాయకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాను అసాంఘిక కార్యకలాపాల కోసం వాడుతున్న సంస్థలను, వ్యక్తులను నియంత్రిం చేందుకు ప్రభుత్వ కఠిన వ్యవహార శైలి మాత్రమే సరిపోదు. పటిష్టమైన చట్టాలను కూడా రూపొందించాలి. అమెరికాలో ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టిసి) పేరిట సోషల్ మీడియాలో వచ్చే మోసపూరిత వ్యాపార ప్రకటనలు, పిల్లలను ఏమార్చే ప్రకటలను నివారించడానికి నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ ఉన్నాయి. సెక్షన్ 230 ప్రకారం సోషల్ మీడియాలో తప్పుడు, మోసపూరిత సమాచారాన్ని చేరవేసేవారిపై కఠిన చర్యలు తీసుకొనే అవకాశం అక్కడ ఉంది. ఇదే చట్టాన్ని సవరించడం ద్వారా ద్వేషపూరిత ప్రసంగాలను, మాటలను ప్రచారం చేయకుండా నిషేధించారు. యూరోప్ దేశాలలో అయితే సమాచారాన్ని దొంగిలించినా, దుర్వినియోగం చేసినా భారీ మొత్తంలో జరిమానాలు విధించే విధంగా చట్టం రూపొందించారు. అసాంఘిక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చకొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతం కాని సమాచారాలను ప్రచారం చేయకుండా ఉండటం కోసం ప్రత్యేకంగా 'డిజిటల్ సర్వీస్ ఆక్ట్'ను రూపొందించారు. అదే విధంగా అభ్యంతరకరమైన మాటలు, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించడానికి వీలుగా 'ఈయు హేట్ స్పీచ్ కోడ్'ను రూపొందించారు. జర్మనీలో అభ్యంతరకరమైన, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించని పక్షంలో పెద్ద మొత్తంలో జరిమానా విధించే విధంగా 'నెట్‌వర్క్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆక్ట్'ను రూపొందించారు. ఆస్ట్రేలియాలో సోషల్ మీడియాను నియంత్రించడానికి 'ఆన్‌లైన్ సేఫ్టీ ఆక్ట్' అమల్లోకి తెచ్చారు. అదేవిధంగా చైనా, సింగపూర్‌లలో కూడా సోషల్ మీడియా నియంత్రణకు పటిష్టమైన చట్టాలు అమలవుతున్నాయి.

అంతరిక్ష రంగంలోనూ స్టార్టప్‌లదే జోరు

భారత్ గణనీయమైన పురోగతి

431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించాం

ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడి

న్యూఢిల్లీ,నవంబర్ 30 (ఋషి ప్రతినిధి): భారతదేశంలో అంతరిక్ష కార్యకలాపాలను ప్రోత్సహించడంలో ప్రైవేట్ రంగం, స్టార్టప్‌లు కీలక పాత్ర పోషిస్తాయని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ అన్నారు. వారి సహకారంతో గ్లోబల్ మార్కెట్‌లో దేశం మరింత వాటాను పొంద గలదని ఆయన అభిప్రాయపడ్డారు. గ్లోబల్ మార్కెట్‌లో మరింత వాటాను కైవసం చేసుకునేందుకు భారత్ తన అంతరిక్ష కార్యకలాపాలను పెంచుకోవాలని చూస్తోంది. తిరువనంతపురంలో కేరళ స్టార్టప్ మిషన్ కార్యక్రమం 'హడిల్ గ్లోబల్ 2024'లో 'ఇస్రో విజన్ భారతదేశంలో అంతరిక్ష సాంకేతిక సంస్థల పెరుగుదల'పై ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ, అంతరిక్ష శక్తిగా గుర్తించబడినప్పటికీ, ప్రపంచ వ్యాపారంలో భారతదేశం వాటా కేవలం రెండు మాత్రమే. శాతం అంటే 386 బిలియన్ డాలర్లు. 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు, 2047 నాటికి 1,500 బిలియన్ డాలర్లకు పెంచాలని భారత్ యోచిస్తోందన్నారు. ప్రైవేట్ రంగానికి వాణిజ్య కార్యకలాపాలకు ఉన్న అవకాశాలను సూచిస్తూ, భారతదేశంలో కేవలం 15 కార్యాచరణ అంతరిక్ష ఉపగ్రహాలు మాత్రమే ఉన్నాయని, ఇది చాలా తక్కువ అని సోమనాథ్ అన్నారు. అంతరిక్ష సాంకేతికతలో భారత్‌కు ఉన్న నైపుణ్యం, పెరుగుతున్న ఉపగ్రహాల తయారీ కంపెనీల దృష్ట్యా కనీసం 500 ఉపగ్రహాలను అంతరిక్షంలో ఉంచగల సామర్థ్యం మన దేశానికి ఉందని సోమనాథ్ తెలిపారు.

పుష్ప టికెట్ రేట్ల పెంపు

- తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా వస్తున్న పాన్ ఇండియన్ మూవీ 'పుష్ప2: ది రూల్'. సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పుష్ప 2 టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల నుంచి బెనిఫిట్ షోలతో పాటు అర్ధరాత్రి 1 షోలకు అనుమతినిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సింగిల్ థియేటర్లలో, మల్టీప్లెక్స్‌ల్లో ఈ బెనిఫిట్ షోలకు టికెట్ ధరలు రూ.800గా ఖరారు చేసింది. మరోవైపు అర్ధరాత్రి ఒంటి గంట నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు ఎక్స్‌ట్రా షోలకు అనుమతినిచ్చింది. డిసెంబర్ 05 నుంచి 08 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.150, మల్టీప్లెక్స్‌లో రూ.200 పెంచింది. అలాగే.. డిసెంబర్ 09 నుంచి 16 వరకు సింగిల్ థియేటర్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌లో రూ.150 పెంపునకు అనుమతిని ఇచ్చింది. డిసెంబర్ 17 నుంచి 23 వరకు సింగిల్ థియేటర్‌లలో రూ.20 మల్టీప్లెక్స్‌లో రూ.50 పెంపునకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో దాదాపు 18 రోజులు ఈ పెంచిన రేట్లు అమలులో ఉండనున్నట్లు వెల్లడించింది. ఇక తెలంగాణ అడ్వాన్స్‌కు బుకింగ్‌కు సంబంధించి నేడు సాయంత్రం 4.56 గంటల నుంచి ప్రారంభం కానున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది.



వీరమల్లులో పవన్ బిజీబిజీ

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు . పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఇప్పటికే విజయవాడలో కీలక సన్నివేశాలను తెరకెక్కించిన చిత్రబృందం పవన్ కళ్యాణ్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీ చివరి షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ జాయిన్ అయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ధర్మం కోసం పోరాటంలో ఆఖరి అధ్యాయం మొదలు అంటూ పవన్ నిలుచున్న ఫొటోను పంచుకుంది. ఈ మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

ప్రశాంత్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్

టైటిల్ అదేనా..?

'దేవర' చిత్రంతో అపూర్వ విజయాన్ని అందుకున్నారు ఎన్టీఆర్. ప్రస్తుతం ఆయన హిందీ చిత్రం 'వార్-2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. హృతిక్‌రోషన్ మరో కథానాయకుడిగా నటిస్తున్న ఈ మల్టీస్టారర్‌పై పాన్ ఇండియా స్థాయిలో ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. ఈ సినిమా తర్వాత ప్రశాంత్‌నీల్ డైరెక్ట్ చేయబోయే ప్రాజెక్ట్‌లో జాయిన్ కాబోతున్నారు ఎన్టీఆర్. ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఎన్టీఆర్‌ను అత్యంత శక్తివంతంగా ఆవిష్కరిస్తూ ప్రశాంత్‌నీల్ అద్భుతమైన స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారని చెబుతున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ సినిమా టైటిల్‌ను సంక్రాంతి సందర్భంగా వెల్లడించనున్నారని తెలిసింది. ఇప్పటికే ఈ సినిమాకు 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతున్నది. చిత్ర బృందం కూడా ఇదే టైటిల్‌ను ఖరారు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా టైటిల్ సస్పెన్స్ వీడాలంటే సంక్రాంతి వరకు ఆగాల్సిందే. ఫిబ్రవరి లేదా మార్చిలో షూటింగ్ మొదలుకానుందని సమాచారం.

ఓటీటీలోకి మట్కా

విడుదలై నెల కూడా కాకుండానే ఓటీటీలోకి రాబోతుంది వరుణ్ తేజ్ మట్కా మూవీ. వరుణ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టార్‌గా నిలిచిన ఈ సినిమా తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. మెగా హీరో వరుణ్ తేజ్‌కి ఈ మధ్య అసలు కలిసి రావాట్లేదన్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఫిదా, తొలిప్రేమ సినిమాలతో సాలిడ్ హిట్లు అందుకున్న ఈ కుర్ర హీరో కెరీర్ గ్రాఫ్ సడన్‌గా పడిపోయింది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటించింది.

ఓటీటీలోకి అమరన్

తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్. ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించాడు. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. థియేటర్‌లో ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ఈ సినిమాను ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 5 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

నా భార్యను లాగొద్దు: రాజ్‌కుంద్రా

బాలీవుడ్ నటి శిల్పా శెట్టి భర్త, వ్యాపారవేత్త రాజ్ కుంద్రా నివాసాల్లో ఈడీ అధికారులు శుక్రవారం సోదాలు చేపట్టినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సోదాల వార్తలపై రాజ్ కుంద్రా స్పందించారు. కేసుకు సంబంధించి విచారణ జరుగుతోందని.. అందుకు తాను పూర్తిగా సహకరిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇదే సమయంలో మీడియాకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. సంబంధం లేని విషయాల్లో తన భార్య శిల్పా శెట్టి పేరును పదేపదే వాడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. 'ఎంతటి సంచలనాత్మకమైనా కేసుల్లో అయినా.. అంతిమ విజయం న్యాయానిదే. నాలుగేళ్లుగా ఈ కేసు విచారణ సాగుతోంది. దర్యాప్తునకు నేను పూర్తిగా సహకరిస్తున్నాను. సంబంధంలేని అంశాల్లోకి నా భార్య పేరును లాగుతున్నారు. ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. మీడియాకు ఇదే నా విజ్ఞప్తి.. మా వ్యక్తిగత గోప్యతను గౌరవించండి' అంటూ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. మరోవైపు ఈ కేసు అంశంలో శిల్పా శెట్టిని లాగడంపై ఆమె తరపు లాయర్ కూడా స్పందించారు. శిల్పాకు ఈ కేసుతో ఎలాంటి సంబంధం లేదని, ఆమెకు అగౌరవపరిచే విధంగా ఫొటోలు, వీడియోలు ఉపయోగించకూడదని మీడియాకు హెచ్చరించారు. ఔత్సాహిక నటీనటులతో అశ్లీల చిత్రాలు తీయించి.. వాటిని విదేశీ యాప్‌ల్లో అప్‌లోడ్ చేసిన కేసులో రాజ్ కుంద్రాను 2021 జూన్‌లో ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తలిసిందే. ముంబై పోలీసుశాఖకు చెందిన ప్రాపర్టీ సెల్.. పోర్న్ వీడియోలు చేస్తున్న ఓ ముఠాను పట్టుకోగా అప్పట్లో ఈ వ్యవహారం బయటపడింది. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల కోసం షార్ట్ ఫిల్మ్ చేస్తున్నామన్న నెపంతో వాళ్లు పోర్న్ వీడియలు తీస్తున్నట్లు గుర్తించారు. పోర్న్ వీడియోలు షూట్ చేసిన తర్వాత.. వాటిని వీట్రాన్స్‌ఫర్ ద్వారా విదేశాలకు ఆ కామెంట్‌ను పంపిస్తారు.

వడ్డీతో సహా వస్తుంది.. గుర్తుపెట్టుకో

దక్షిణాది సినీరంగంలో నయనతార-ధనుష్ మధ్య నెలకొన్న వివాదం హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే నయనతార జీవితం ఆధారంగా రూపొందించిన 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీ విషయంలో మొదలైన వివాదం మరింత జటిలంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కర్మ సిద్ధాంతాన్ని ఉదహరిస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో నయనతార పెట్టిన పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. 'కర్మ సిద్ధాంతం ఏం చెబుతుందంటే.. అబద్ధాలతో పక్కవారి జీవితాన్ని నువ్వు ధ్వంసం చేస్తే.. దానిని ఓ అప్పుగా భావించు. అది సరైన సమయంలో వడ్డీతో సహా నీ దగ్గరకే వస్తుంది' అంటూ నయనతార తన పోస్ట్‌లో పేర్కొంది. ధనుష్‌ను ఉద్దేశించే ఆమె ఈ పోస్ట్‌ను పెట్టిందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇక ధనుష్-నయనతార వివాదం పూర్వపరాల్లోకి వెళితే.. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీలో నయనతార నటించిన 'నానుమ్ రౌడీ దాన్' సినిమా వీడియోలను కొన్నింటిని వాడుకున్నారు. ఈ సినిమా సమయంలో దర్శకుడు విఘ్నేష్‌శివన్‌తో ప్రేమలో పడింది నయనతార. అందుకే ఆ సినిమా క్లిప్స్‌ను తన డాక్యుమెంటరీలో ఉపయోగించుకోవాలని భావించింది నయనతార. అందుకు చిత్ర నిర్మాత ధనుష్ నుంచి అనుమతి లభించలేదు. మూడు సెకన్ల పాటు వాడిన వీడియో క్లిప్‌ను తీసివేయాలని, లేకుంటే పరిహారంగా 10కోట్లు చెల్లించాలని నయనతారకు ధనుష్ లీగల్ నోటీసులు పంపించాడు. దీనితో ఆగ్రహం చెందిన నయనతార.. ధనుష్ తీరును తప్పుబడుతూ ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. అక్కడ మొదలైన వివాదం ధనుష్ వరుసగా ఇస్తున్న కోర్టు నోటీసులతో ఇంకా కొనసాగుతూనే ఉంది.

పింక్ బాల్‌తో ప్రాక్టీస్

అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని భారత్ ఘనంగా ఆరంభించింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియాపై 295 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే ఈ సిరీస్‌ను తప్పక గెలవాల్సిన పరిస్థితిలో ఆరంభ పోరులో దుమ్మురేపింది. ఆల్‌రౌండ్ షోతో కంగారూలను కంగారు పెట్టించింది. అదే జోరును పింక్ బాల్‌తో జరిగే రెండో టెస్టులోనూ చూపించాలని టీమిండియా పట్టుదలతో సిద్ధమవుతోంది.ఈ క్రమంలో ఆస్ట్రేలియా ప్రైమ్ మినిస్టర్ ఎలెవన్‌తో రెండు రోజుల డే/నైట్ ప్రాక్టీస్ మ్యాచ్‌కు సిద్ధమైంది. శనివారం నుంచి ఈ వార్మప్ మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. కానీ మొదటి రోజు ఆటకు వరుణుడు ఆటంకం కలింగించాడు. వర్షం కారణంగా తొలి రోజ ఆట పూర్తిగా రద్దయింది. ఈ నేపథ్యంలో మిగిలిన రెండో రోజు ఆటను వన్డేగా నిర్వహించనున్నారు. పింక్ బాల్‌తో టీమిండియా బౌలింగ్, బ్యాటింగ్ సాధన జరగడం కోసం వన్డే తరహాలో మ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు సమాచారం. గులాబీ బంతితో నాలుగేళ్ల క్రితం ఆస్ట్రేలియాతో భారత్ తలపడిన అడిలైడ్ టెస్టు ఫలితం టీమిండియా అభిమానులకు ఓ పీడకల. ఈ మ్యాచ్‌లో భారత్ 36 పరుగులకు ఆలౌటై అపకీర్త మూటగట్టుకుంది. ఈ క్రమంలో డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ వేదికగానే జరగనున్న రెండో టెస్టుపై సర్వత్రా ఆసక్తి పెరిగింది. మరోవైపు భారత్ పట్టుదలతో పింక్ బాల్‌తో ప్రాక్టీస్ చేస్తోంది. ఆస్ట్రేలియా ప్రైమ్ మినిస్టర్ 11తో జరిగే వార్మప్ మ్యాచ్‌ను సద్వినియోగం చేసుకోవాలని భావించింది. కానీ తొలి రోజు ఆట వర్షార్పణం అయ్యింది. భారత కాలమానం ప్రకారం ఉదయం 9.10 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ రెండు రోజుల వార్మప్ మ్యాచ్‌ను అధికారిక బ్రాడ్ కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. హాట్ స్టార్‌తో పాటు స్టార్ స్పోర్ట్స్ ఛానెల్స్‌లో ఈ మ్యాచ్ లైవ్ రానుంది.

భారత జట్టు: కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, దేవదత్ పడిక్కల్, విరాట్ కోహ్లి, రిషభ్ పంత్(కీపర్), ధ్రువ్ జురెల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, జస్‌ప్రీత్ బుమ్రా(కెప్టెన్), మహమ్మద్ సిరాజ్, రవిచంద్రన్ అశ్విన్, ఆకాశ్ దీప్, సర్ఫరాజ్ ఖాన్, ప్రసిధ్ కృష్ణ, రవీంద్ర జడేజా, అభిమన్యు ఈశ్వరన్

ప్రైమ్ మినిస్టర్స్ ఎలెవన్: జాక్ ఎడ్వర్డ్స్(కెప్టెన్), చార్లీ అండర్సన్, మిహిల్ బయర్డ్‌మన్, స్కాట్ బోలాండ్, జాక్ క్లేటన్, ఎయిడన్ ఓ కోన్నర్, ఓలీ డేవిస్, జయ్‌డెన్ గుడ్విన్, సామ్ హర్పర్, హన్నో జాకోబ్స్, సామ్ కోన్‌స్టాస్, లాయ్ పోప్, మాథ్యూ రేన్‌షా, జేమ్ ర్యాన్.

లారా రికార్డును కోహ్లీ బద్దలు కొట్టే ఛాన్స్

సరికొత్త చరిత్రకు వేదిక కానున్న అడిలైడ్

ఆస్ట్రేలియాలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని భారత్ విజయంతో ప్రారంభించింది. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టును 295 పరుగుల తేడాతో ఓడించింది. విరాట్ కోహ్లీ రెండో ఇన్నింగ్స్‌లో 143 బంతుల్లో 30వ టెస్టు సెంచరీ నమోదు చేయడంతో ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు అతను డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ ఓవల్‌లో డే-నైట్ టెస్ట్‌లో కీలకంగా మారనున్నాడు. ఈ క్రమంలో విరాట్ భారీ రికార్డు సాధించేందుకు చేరువలో ఉన్నాడు.పింక్-బాల్ టెస్ట్‌లో మరో 23 పరుగులు చేస్తే.. డే-నైట్ టెస్ట్‌లో అత్యధిక పరుగులు చేసిన భారతీయ ఆటగాడిగా విరాట్ కోహ్లీ మారనున్నాడు. దీంతో పింక్ బాల్ టెస్టులో 300 పరుగులు చేసిన తొలి భారత ఆటగాడిగా రికార్డులకెక్కనున్నాడు. ప్రస్తుతం కోహ్లీ 277 పరుగులతో నిలిచాడు. రెండో టెస్టులో మరో 102 పరుగులు చేస్తే 611 పరుగులతో పాటు ఈ మైదానంలో టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన విదేశీ ఆటగాడు బ్రియాన్ లారా రికార్డును బ్రేక్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాడు. గ్రేట్ బ్యాట్స్‌మెన్ వివియన్ రిచర్డ్స్ పేరిట ఉన్న 552 పరుగుల రికార్డును బద్దలు కొట్టాలంటే అతనికి ఇంకా 44 పరుగులు కావాల్సి ఉంది. రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్, నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, జస్ప్రీత్ బుమ్రా , ప్రసిధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్, అభిమన్యు ఈశ్వరన్, దేవదత్ పడిక్కల్

30 బంతుల్లో 70 పరుగుల తుఫాను ఇన్నింగ్స్

దుబాయ్‌లో దుమ్మురేపిన జానీ బెయిర్‌స్టో

యూఏఈలోని జెద్దాలో జరిగిన ఐపీఎల్ మెగా ఆక్షన్‌లో చాలా మంది స్టార్ ఆటగాళ్లు అమ్ముడుపోని సంగతి తెలిసిందే. ఇందులో జానీ బెయిర్‌స్టో కూడా ఉన్నాడు. ఇంగ్లండ్ జట్టులోని ఈ పవర్ ఫుల్ వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మన్‌ను ఏ జట్టు కూడా వేలం వేయలేదు. ఐపీఎల్ 2019, 2014లో సెంచరీలు చేసినప్పటికీ, ఈ టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్‌ను ఎవరూ కొనుగోలు చేయలేదు. తాజాగా, వేలంలో అమ్ముడవ్వని ఈ ప్లేయర్.. ఫ్రాంచైజీలు ఎంత పెద్ద తప్పు చేశాయో నిరూపించాడు. అబుదాబి టీ-10 లీగ్‌లో, జానీ బెయిర్‌స్టో కేవలం 30 బంతుల్లో 70 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సమయంలో, అతను ఆఫ్ఘన్ స్పిన్నర్ షర్ఫుద్దీన్ అష్రాఫ్ వేసిన ఒక ఓవర్లో మూడు సిక్సర్లు, రెండు ఫోర్ల సహాయంతో 27 పరుగులు చేశాడు. అద్భుతమైన పవర్ హిట్టింగ్‌ను ప్రదర్శిస్తూ, 35 ఏళ్ల అనుభవజ్ఞుడైన ఆటగాడు మైదానంలోని ప్రతి మూలకు షాట్‌లు కొట్టాడు. అబుదాబి టీ10 లీగ్ 28వ మ్యాచ్‌లో అబుదాబి జట్టు మోరిస్‌విల్లే సాంప్ ఆర్మీతో తలపడింది. తొలుత బ్యాటింగ్ చేసిన సంప్ ఆర్మీ నిర్ణీత 10 ఓవర్లలో బోర్డ్‌పై 109 పరుగులు ఉంచింది. ఆతిథ్య అబుదాబి జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు, జానీ బెయిర్‌స్టో ఈ కీలక బాధ్యత వహించాడు. ప్రతికూల పరిస్థితుల్లో జానీ బెయిర్‌స్టో తన అంతర్గత శక్తిని మేల్కొల్పడంతో.. ఆరో ఓవర్లో లెఫ్టార్మ్ స్పిన్నర్ షర్ఫుద్దీన్ అష్రఫ్‌కు చుక్కలు చూపించాడు. డీప్ మిడ్ వికెట్ మీదుగా బెయిర్‌స్టో రెండు సిక్సర్లు బాదాడు. తర్వాతి బంతికి థర్డ్ మ్యాన్ వైపు ఫోర్ కొట్టి, డీప్ మిడ్ వికెట్ మీదుగా సిక్స్ బాదాడు. ఓవర్ చివరి బంతిని ఈ విధ్వంసక బ్యాట్స్‌మన్ స్క్వేర్ థర్డ్ మ్యాన్ వైపు మరో ఫోర్ బాదాడు. ఈ విధంగా ఓవర్‌లో మొత్తం 27 పరుగులు పిండుకున్నాడు. దీంతో 6 ఓవర్లలో స్కోరు 54/3గా మారింది. కానీ, 10 ఓవర్లలో జట్టు స్కోరు 106/4లుగా నిలిచింది. దీంతో విజయానికి మూడు పరుగుల దూరంలో ఆగిపోయింది. బెయిర్‌స్టో నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో నిలదొక్కుకోగా, మరో ఎండ్‌లో ఉన్న బ్యాట్స్‌మన్ పరుగులు చేయలేకపోయారు. జానీ బెయిర్‌స్టో 2019 నుంచి ఐపీఎల్‌లో ఆడుతున్నాడు. టోర్నీలో 50 మ్యాచ్‌లు ఆడిన అతను రెండు సెంచరీలు, తొమ్మిది హాఫ్ సెంచరీలతో 1589 పరుగులు చేశాడు. 2019 నుంచి 2021 వరకు, అతను సన్‌రైజర్స్ హైదరాబాద్‌లో భాగంగా ఉన్నాడు. అక్కడ అతని ఫీజు రూ. 2 కోట్ల 20 లక్షలు. 2022 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ 207 శాతం పెరుగుదలతో 6 కోట్ల 75 లక్షల రూపాయల భారీ మొత్తానికి అతన్ని కొనుగోలు చేసింది. అప్పటి నుంచి అతను ఈ జట్టులో భాగమయ్యాడు. కానీ మెగా వేలానికి ముందు, పంజాబ్ అతనిని నిలుపుకోలేదు. దీంతో ఈ పవర్ హిట్టర్‌పై ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపలేదు.

గంభీర్ ఖరాఖండి మనిషి

టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పనితీరుపై ఇప్పుడే ఓ నిర్ణయానికి రావడం సరైనదని కాదని మాజీ క్రికెటర్ అజయ్ జడేజా అన్నాడు. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు గంభీర్‌పై తీవ్ర విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. రాహుల్ ద్రవిడ్ అనంతరం శ్రీలంక పర్యటనతో గంభీర్ కోచ్‌గా బాధ్యతలు అందుకున్న విషయం తెలిసిందే. అయితే కోచ్‌గా గంభీర్ హయాంలో భారత్ కోరుకోని రికార్డులు నమోదు చేసింది.

న్యూజిలాండ్ చేతిలో మూడు టెస్టుల సిరీస్‌ను వైట్ వాష్‌కు గురైంది. 91 ఏళ్ల భారత టెస్టు క్రికెట్ చరిత్రలో సొంతగడ్డపై మూడు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా వైట్‌వాష్‌కు గురికావడం ఇదే తొలిసారి. అంతేగాక శ్రీలంక పర్యటనలో వన్డే సిరీస్‌ను టీమిండియా 0-2తో కోల్పోయింది. ఈ క్రమంలో గంభీర్ వ్యూహాలు-పనితీరుపై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. టెస్టు ఫార్మాట్‌కు కొత్త కోచ్‌ను నియమించాలనే డిమాండ్ వినిపించింది. కానీ ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తొలి టెస్టులో టీమిండియా 295 పరుగుల తేడాతో ఘన విజయం సాధించడంతో గంభీర్ విమర్శలు తగ్గాయి. కాగా, గంభీర్‌కు మద్దతుగా అజయ్ జడేజా కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆర్నెల్ల కాలంలోనే గంభీర్ పని తీరుపై ఓ అంచనాకు రావడం సరైనది కాదని, అలా చేస్తే అన్యాయమే అని పేర్కొన్నాడు. ఇంత తక్కువ కాలంలో ప్రజలు అతన్ని జడ్జ్ చేయడం సరికాదని తెలిపాడు. ఆటలో కొన్ని దశలు ఉంటాయని, ప్రతి మ్యాచ్‌లో కొన్నిసార్లు గెలుస్తాం, మరికొన్ని సార్లు ఓడిపోతామని తెలిపాడు. అతను చాలా ఖరాఖండి మనిషి అని, ప్రజలు కోరుకునే ఫలితాన్ని సాధిస్తాడని చెప్పాడు. కెప్టెన్ రోహిత్ శర్మ తిరిగి భారత జట్టుతో చేరడం గురించి అజయ్ జడేజా మాట్లాడాడు. రోహిత్ చేరిక టీమిండియాను మరింత బలోపేతం చేస్తుందని అన్నాడు. రోహిత్ నాయకుడు అని, క్లిష్టపరిస్థితుల్లో జట్టుతో తోడుగా నిలిచాడని, ఇప్పుడు గెలుపు బాట పట్టిన జట్టుతోనూ హిట్ మ్యాన్ ఉంటాడని తెలిపాడు. రోహిత్ రాకతో టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ గురించి ఆందోళన చెందట్లేదని, అతను ఎక్కడ బ్యాటింగ్ చేసినా టీమిండియాకు బలమే అని పేర్కొన్నాడు. వ్యక్తిగత కారణాలతో తొలి టెస్టుకు దూరమైన రోహిత్ రెండో టెస్టు నుంచి టీమిండియాకు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. అడిలైడ్ వేదికగా డిసెంబర్ 6 నుంచి పింక్ బాల్‌తో రెండో టెస్టు జరగనుంది. ఈ డే/నైట్ టెస్టు భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది.

భారత్‌ను చూసి నేర్చుకోండి

ఆస్ట్రేలియాకు పాంటింగ్ సూచనలు

పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా చేతిలో 295 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఓటమిపాలైన విషయం తెలిసిందే. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే భారత్‌తో పాటు ఆసీస్‌కు ఈ సిరీస్ ఎంతో కీలకం. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాను 150 పరుగులకే ఆలౌట్ చేసినప్పటికీ.. భారత బౌలర్ల ముందు తమ బ్యాటర్లు నిలవలేక మ్యాచ్‌పై ఆస్ట్రేలియా పట్టు చేజార్చుకుంది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి సెంచరీలు బాదడంలో బౌలర్లు నిస్సహాయంగా కనిపించారు. అనంతరం కొండంత లక్ష్యాన్ని ఛేదించలేక బ్యాటర్లు చతికిలపడ్డారు. ఈ నేపథ్యంలో అడిలైడ్ వేదికగా జరిగే రెండో టెస్టులో విజయం సాధించి అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ ఆధిక్యాన్ని సమం చేయాలని ఆస్ట్రేలియా ఉవ్విళూరుతోంది. డిసెంబర్ 6 నుంచి పింక్ బాల్‌తో జరగనున్న ఈ డే/నైట్ టెస్టు భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది. అయితే రెండో టెస్టు ముంగిట ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్లు స్టీవ్ స్మిత్, మార్నస్ లబుషేన్‌కు ఆ దేశ దిగ్గజ బ్యాటర్ రికీ పాంటింగ్ కీలక సూచనలు చేశాడు. విరాట్ కోహ్లి ఆటను చూసి బ్యాటింగ్ చేయాలని అన్నాడు. "పెర్త్ టెస్టులో అందరు బ్యాటర్లలో లబుషేన్ ఎక్కువ తడబడినట్లు అనిపించింది. పటిష్టమైన బౌలింగ్ దళం, కష్టతరమైన వికెట్ అని అర్థం చేసుకోవచ్చు. కానీ అతను సత్తాచాటడానికి ప్రయత్నించాల్సింది. విరాట్ కోహ్లి తన ఆటను నమ్మాడు. తొలి ఇన్నింగ్స్‌లో కంటే రెండో ఇన్నింగ్స్‌లో భిన్నమైన ఆటగాడిగా కనిపించాడు. ప్రత్యర్థిని ఎదుర్కోవడం కంటే తప్పించుకుంటూ తన బలాన్ని నమ్మాడు. లబుషేన్-స్మిత్ కూడా అలానే ఆడాలి. సత్తాచాటడానికి తమ సొంత మార్గాల్ని కనుగొని ఆడాలి. బుమ్రా వంటి బౌలర్లను ఎదుర్కోవడానికి మార్గాలు అన్వేషించాలి. వాళ్లపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నించాలి" అని రికీ పాంటింగ్ పేర్కొన్నాడు. పెర్త్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో స్మిత్ బుమ్రా బౌలింగ్‌లో గోల్డెన్ డకౌటవ్వగా, లబుషేన్ 52 బంతులు ఎదుర్కొని 2 పరుగులు చేసి సిరాజ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. రెండో ఇన్నింగ్స్‌లో లబుషేన్ 5 బంతుల్లో 3 పరుగులు, స్మిత్ 60 బంతుల్లో 17 పరుగులు చేసి బుమ్రా-సిరాజ్ బౌలింగ్‌లో ఔటయ్యారు. మరోవైపు విరాట్ కోహ్లి తొలి ఇన్నింగ్స్‌లో 12 బంతుల్లో 5 పరుగులు చేశాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో 143 బంతుల్లో అజేయంగా 100 పరుగులు సాధించాడు.

ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ షెడ్యూల్

నవంబర్ 22-26: తొలి టెస్టు- భారత్ 295 పరుగుల విజయం
డిసెంబర్ 06-10: రెండో టెస్టు (డే/నైట్)- అడిలైడ్ (ఉదయం 9.30)
డిసెంబర్ 14-18: మూడో టెస్టు- బ్రిస్బేన్ (ఉదయం 5.50)
డిసెంబర్ 26-31: నాలుగో టెస్టు- మెల్‌బోర్న్ (ఉదయం 5 గంటలకు)
జనవరి 03-08: అయిదో టెస్టు- సిడ్నీ (ఉదయం 5 గంటలకు).



శివలింగం అంటే..

శివ లింగం అంటే ఏంటి? అన్న సందేహం సాధారణ ప్రజలకు ఇప్పటికీ ప్రశ్నే. సనాతన కాలం నుంచి వస్తున్నదే అన్న విషయం తప్ప ఇంకేం తెలియదు. పురాణాలు, ఆధ్యాత్మిక పండితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆకాశమే లింగం. భూమి దాని పీఠం. అది సమస్త దేవతలకు నిలయం. ఇందులోనే అంతా లయం చెందుతుంది. అందుకే దీనిని లింగం అని పిలిచారు. 'లిం' అంటే మన కంటికి కనిపించకుండా లీనమై ఉన్నదానిని, 'గం' అంటే ఒక గుర్తు రూపంలో తెలియజేస్తుంటుంది. అందుకే అది లింగం అయ్యింది. ఈ సృష్టి సమస్తం శివమయం. ఈ సమస్తాన్ని ఆయనే సృష్టించాడు.



బండపెల్లి రామ్ మనోహర్ శర్మ

సృష్టికి పూర్వం ఈ సమస్త విశ్వమంతా నీటితో నిండి మహాసముద్రం వలె ఉండేది. ఆ మహాజలం నుంచి ఓ మహా తేజస్సు ఉత్పన్నమైంది. ఆ తేజోపుంజమే క్రమంగా ఒక రూపాన్ని సంతరించుకుంది. ఆ తేజోమయరూపమే పరబ్రహ్మం. ఆయనే లింగరూపాన్ని ధరించిన శివుడు. సామాన్యంగా లింగ శబ్దానికి చిహ్నం లేక లక్షణం అనే అర్థాలు ఉన్నాయి. ప్రకృతి, వికృతులు రెండూ లింగమనే సౌఖ్య దర్శనం చెప్పింది. విగ్రహాన్ని మూర్తి అని అంటారు. మూర్తి ధ్యానాన్ని బట్టి ఆకారాలు ఉంటాయి. కానీ, లింగములో ఆకారం గానీ, రూపం గానీ ఉండదు. అదొక చిహ్నం మిత్రమే. లయనా లింగముచ్యతే అని అన్నారు. అంటే, లయం ప్రళయం కావటం వల్ల లింగంగా చెప్పబడుతోంది. ప్రళయాగ్నిలో సర్వమూ భస్మమై శివలింగంలో చేరుతుంది. లింగార్చనతో సర్వదేవతల పూజ జరుగుతుందని లింగపురాణం చెబుతోంది. స్వామి సర్వవ్యాపి కనుక ఆయనకు ఆకారం ఉండదు. తాను ఇతరులకు దర్శనం ఇవ్వాలనుకుంటే అంబతో కలిసి (సాంబ) దర్శనం ఇస్తాడు. ఆ స్వామి రూపం లేని స్థితి నుంచి సాంబమూర్తిగా దర్శనమివ్వడానికి మధ్యలో మరొక రూపం ఉంది. దానినే అరూపమని అంటారు. అదే శివలింగం. శివలింగాలు ఐదు రకాలు. తనంతట తానుగా అవతరించినది స్వయంభూ లింగం. ధ్యానపూర్వకమైనది బిందు లింగం. మంత్రపూర్వకమైనది ప్రతిష్ఠా లింగం. నాలుగవది చర లింగం. ఐదవది శివుని విగ్రహమైన గురు లింగం. మరికొన్ని గ్రంథాలు శివలింగాలను నాలుగు విధాలుగా పేర్కొన్నాయి. అవి ఆధ్యం, సురేధ్యం, అనాధ్యం, సర్వసమం. 1001 ముఖాలతో కనిపించే శివలింగం ఆధ్యం. 108 ముఖాలతో కనబడే శివలింగం సురేధ్యం. ప్రస్తుతం ఉన్నవి, లేనివి అన్ని శివలింగ రూపాలను అనాధ్యం అంటున్నారు. ఒకటి నుంచి ఐదు ముఖాలు ఉన్న శివ లింగాలు సర్వసమం. ముఖ లింగాల ఆలయాలు అరుదుగా ఉంటాయి. ఏకముఖ లింగం, ద్విముఖ లింగం, త్రిముఖ లింగం, చతుర్ముఖ లింగం, పంచముఖ లింగం, షణ్ముఖ లింగం అంటూ పిలుస్తారు. అయితే ఆరుముఖాలు కలిగిన షణ్ముఖ లింగాన్ని పూజించే పద్ధతి ప్రస్తుతం లేదు. ముఖలింగాలను పూజించడం వల్ల ఇహంలో అష్టైశ్వర్యాలు, పరంలో శివ సాయుజ్యం లభిస్తుందని పురాణాలు చెప్తున్నాయి.

1. **ఏకముఖ లింగం:** ఈ లింగంలో శివుని యొక్క తత్పురుష రూపాన్ని దర్శించుకుంటాం.
2. **ద్విముఖ లింగం:** శివలింగానికి తూర్పు-పడమరలో ముఖాలు కలిగి ఉండటం ద్విముఖ లింగ లక్షణం. వీరశై వులు ఈ లింగాన్ని పూజిస్తారు. ఈ లింగాలను ఆలయాలలో చూడలేం.
3. **త్రిముఖ లింగం:** ఈ శివలింగం తూర్పు, ఉత్తర, దక్షిణ ముఖాలను కలిగి ఉంటుంది. ఈ త్రిముఖ లింగం సృష్టి, స్థితి, లయకారకులైన త్రిమూర్తులను సూచిస్తుందని ఆధ్యాత్మిక వేత్తల భావన.
4. **చతుర్ముఖ లింగం:** ఈ లింగానికి తూర్పున తత్పురుషం, పడమట సద్యోజాతం, ఉత్తరాన వామదేవం, దక్షిణాన అఘోర ముఖాలుంటాయి. ఈ నాలుగు ముఖాలను నాలుగు వేదమంత్రాలతో పూజిస్తుంటారు.
5. **పంచముఖ లింగం:** ఈ పంచముఖ లింగాలు అరుదుగా కనిపిస్తుంటాయి. నాలుగు దిక్కులలో నాలుగు ముఖాలతో, తూర్పువైపున ఐదో ముఖంతో స్వామి దర్శనమిస్తుంటాడు. ప్రస్తుతం నిర్మిస్తున్న శివాలయాలలో చాలా మంది పంచముఖ శివ లింగాలను ప్రతిష్ఠించుకుంటున్నారు. ఈ లింగాన్ని 'శివాగమ లింగం' అని కూడా పిలుస్తారు.

ఈ లింగంలో 4 ముఖాలు 4 దిక్కులను చూస్తుండగా, ఐదవ ముఖం ఆకాశాన్ని, ఆరో ముఖం పాతాళాన్ని చూస్తుంటాయి. ఈ ఆరు ముఖాల నుంచి వెలువడిన తేజఃపుంజాలతో శివుడు సుబ్రహ్మణ్య స్వామిని సృజించాడని పురాణ కథనం. అలాగే పాల సముద్రాన్ని మథించినప్పుడు వచ్చిన విషాన్ని శివుడు అథోముఖంతో స్వీకరించాడట. అయితే ప్రస్తుతం ఎక్కడా మనం షణ్ముఖ లింగాన్ని దర్శించుకోలేం.

అష్టాదశ శక్తి పీఠాలు

అమ్మల కన్న అమ్మ.. దుర్గమ్మ తల్లి శక్తి పీఠాలు 18 అని.. 51 అని.. 52అని. 108 అని వేర్వేరు లెక్కలున్నాయి. అయితే ప్రధానమైన 18 శక్తి పీఠాలను అష్టాదశ శక్తి పీఠాలు అంటారు.

1. శాంకరి – శ్రీలంక – ఈ మందిరం ఎక్కడుందో స్పష్టమైన ఆధారాలు లేవు. ఒక వివరణ ప్రకారం ఇది శ్రీలంకలోని తూర్పు తీరంలో త్రిన్‌కోమలీలో ఉండవచ్చు. 17వ శతాబ్దంలో పోర్చుగీసు దాడిలో మందిరం నాశనం అయ్యిందని అంటుంటారు. ప్రస్తుతం ఆ ప్రదేశంలో ఒక స్తంభం మాత్రమే మిగిలి ఉంది. త్రిన్‌కోమలీలో కాళీమందిరం ప్రసిద్ధి చెందింది.
2. కామాక్షి – కాంచీపురం, తమిళనాడు – చెన్నైకి 70 కిలోమీటర్ల దూరంలో ఉంది.
3. శృంఖల – ప్రద్యుమ్న నగరం, పశ్చిమ బెంగాల్ – ఇది కోల్‌కతాకు 80 కిలోమీటర్ల దూరంలో ఉంది. కాని ఇప్పుడు మందిరానికి సంబంధించిన ఎలాంటి గుర్తులు లేవు. అయితే కోల్‌కతాకు 135 కిలోమీటర్ల దూరంలోని గంగాసాగర్‌ను కూడా ఒక శక్తిపీఠంగా పరిగణిస్తున్నారు.
4. చాముండి – క్రౌంచ పట్టణము, మైసూరు, కర్ణాటక – అమ్మవారు చాముండేశ్వరీ దేవి
5. జోగులాంబ – అలంపూర్, తెలంగాణ – కర్నూలు నుండి 27 కిలోమీటర్ల దూరంలో తుంగభద్రా నదులు కలిసే చోట ఉంది.
6. భ్రమరాంబిక – శ్రీశైలం, ఆంధ్రప్రదేశ్ – కృష్ణా నదీ తీరాన అమ్మవారు మల్లిఖార్జున స్వామి సమేతులై వెలిసింది. శ్రీశైలం 12 జ్యోతిర్లింగాలలో కూడా ఒకటి.
7. మహాలక్ష్మి – కొల్హాపూర్, మహారాష్ట్ర – ఆలయంలో ప్రధాన దేవత విగ్రహం స్వచ్ఛమైన మణిశిలతో ఉంది. అమ్మవారి తలపై ఐదు తలల శేషుని ఛత్రం ఉంటుంది. ప్రతి సంవత్సరం మూడు సార్లు అమ్మవారి పాదాలపై సూర్యరశ్మి పడుతుంది.
8. ఏకవీరిక – మాహుర్యం లేదా మహోర్, నాందేడ్ జిల్లా, మహారాష్ట్ర – అమ్మవారిని రేణుకా మాతగా కొలుస్తారు.
9. మహాకాళి – ఉజ్జయిని, మధ్యప్రదేశ్ – దీన్ని ఒకప్పుడు అవంతీ నగరం అని పిలిచేవారు. ఇది క్షిప్రా నది తీరాన ఉన్నది. మహాకవి కాళిదాసుకు విద్యను ప్రసాదించిన అమ్మవారు మహాకాళియే.
10. పురుహూతిక – పీఠిక్య లేదా పిఠాపురం, ఆంధ్రప్రదేశ్ – కుకుటేశ్వర స్వామి సమేతయై ఉన్న అమ్మవారు
11. గిరిజ – ఓడ్య, జాజ్‌పూర్ నుండి 20 కిలోమీటర్లు, ఒడిశా – వైతరిణీ నది తీరాన ఉన్నది.
12. మాణిక్యాంబ – ద్రాక్షారామం, ఆంధ్రప్రదేశ్ – కాకినాడ నుంచి 20 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.
13. కామరూప – హరిక్షేత్రం, గౌహతి నుండి 18 కిలోమీటర్లు, అస్సోం – బ్రహ్మపుత్రా నది తీరంలో ఉంటుంది. ఇక్కడ ప్రతి సంవత్సరం ఆషాఢమాసంలో అంబవాచి ఉత్సవం జరుగుతుంది.
14. మాధవేశ్వరి – ప్రయాగ్‌రాజ్, ఉత్తరప్రదేశ్, త్రివేణి సంగమం సమీపంలో – ఈ అమ్మవారిని అలోపీ దేవి అని కూడా అంటారు.
15. వైష్ణవి – జ్వాలాక్షేత్రం, కాంగ్రా వద్ద, హిమాచల్‌ప్రదేశ్ – ఇక్కడ అమ్మవారి విగ్రహం ఉండదు. ఏడు జ్వాలలు పురాతన కాలం నుంచి వెలుగుతున్నాయి.
16. మంగళ గౌరి – గయ, బీహార్ – పాట్నా నుండి 74 కిలోమీటర్లలో దూరంలో ఉంది.
17. విశాలాక్షి – వారణాసి, ఉత్తరప్రదేశ్
18. సరస్వతి – జమ్ముకశ్మీర్ – అమ్మవారిని కీర్ భవాని అని కూడా అంటారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ముజఫరాబాద్‌కు 150 కిలోమీటర్ల దూరంలో ఉంది.

ధర్మ పరిరక్షణే ధ్యేయంగా..
సంస్కృతిని కాపాడే లక్ష్యంగా..
మన ఔన్నత్యాన్ని పెంచేలా..
మన ఔచిత్యాన్ని చాటేలా..
తెలుగు చరిత్రలోనే తొలిసారి..
ధర్మం కోసం అక్షర తపస్సు చేస్తూ..
తెలుగు ప్రజల కోసం వస్తున్నది..

"ఋషి తెలుగు దినపత్రిక"

'కురుక్షేత్రం' అన్న పేరుతో..
సంపాదకీయాన్ని తీసుకొస్తున్నది
ఆసక్తి కలిగిన రచయితలు..
ధర్మ పరిరక్షకులు..
ఈ అక్షర యజ్ఞంలో
పాలుపంచుకోవాలని విజ్ఞప్తి.
కురుక్షేత్రం పేజీ కోసం తమ
వ్యాసాలు పంపి
మరింత మందికి జ్ఞానాన్ని
ప్రసాదించాలని వినతి.

కాపాడుకుందాం
మన దేశాన్ని!
మన ధర్మాన్ని!!

ఎవరీ గణపతి?



కోవెల సంతోష్ కుమార్
ప్రముఖ సీనియర్ జర్నలిస్టు

(సేకరణ: దేవ రహస్యం)

(..కొనసాగింపు)

...ఖగోళశాస్త్రంలో కూడా గణపతిని గూర్చిన ప్రస్తావన ఉంది. గణపతి తత్త్వాన్ని గురించి ఎన్ని రకాలుగా విశ్లేషించినా, సంపూర్ణంగా అర్థం చేసుకోవటం కష్టసాధ్యం. ఒక్కమాటలో చెప్పాలంటే సంపూర్ణమైన సృష్టికి గణపతి ప్రతిబింబం. ఆయన జీవుడికి, దేహాత్మ భావనకు ప్రతీక. ఎందుకంటే గణపతి మూలాధారంలో ఉంటాడు. సమస్త శరీర భారాన్ని మోసేది మూలాధారం. మరో మాటలో చెప్తే, సమస్త జీవకోటికి ఆధారభూతమైంది భూమి. గణపతి ఈ పృథ్వీతత్త్వానికి ప్రతీక. కాబట్టే గణపతి స్వరూపం మనకు స్థూలంగా కనిపిస్తుంది. పదార్థం.. (మ్యాటర్) ఎప్పుడూ స్థూలంగానే ఉంటుంది. అందుకే గణపతి శరీరం భారీగా ఉంటుంది. పెద్ద జంతువు ముఖం, బాన పొట్ట, భారీ కాయం వెరసి గణపతి స్వరూపం, అనంతమైన శూన్యం నుంచి మొదట పదార్థం ఉద్భవించింది. దాని నుంచి ప్రకృతి ఆవిర్భవించింది. ఆ ప్రకృతికి ప్రాణశక్తి లభించింది. దాని నుంచి జలచర, భూచరాలతో కూడిన జీవజాలం పుట్టాయి. ఆ తరువాత మనసు కలిగిన మనిషి పుట్టాడు. ఈ పరిణామ క్రమానికంతటికీ గణపతి ప్రతిరూపంగా కనిపిస్తాడు. స్థూలకాయం పదార్థమైతే, గజముఖం విశ్వంలోని జీవజాలానికి చిహ్నం. అందుకే గణపతికి జంతువులలో అతి పెద్దదైన ఏనుగు ముఖం ఉంటుంది. తద్వారా ఆయన గజముఖుడయ్యాడు. దానితో పాటే మానవ శరీరాన్నీ గణపతి కలిగి వున్నాడు. ప్రకృతితో మమేకం అయ్యాడు కాబట్టి ఆయనను ప్రకృతిలోని సమస్తమైన పత్రాలతో, పూవులతో పూజిస్తారు. దైవత్వాన్ని సిద్ధించుకోవటం అనేది భారతీయ సంస్కృతిలోని విశేషమైన సంప్రదాయానికి, ఆధ్యాత్మిక భావ సంపదకు సంకేతం. ప్రతి మనిషి పుట్టుకకు ఒక పరమార్థం ఉంటుంది. ఇదంతా అంగీకరించవలసిందే. పుట్టడం, కష్ట సుఖాలను అనుభవించటం, నిర్లిప్తంగా లోకం నుంచి నిష్క్రమించటం జన్మ వృథా చేసుకోవటమే. సమస్త జీవజాలంలో మనిషి మాత్రమే దివ్యచైతన్యాన్ని సాధించే దిశగా ఎదిగే సమర్థుడు. మానవుడిగా మాత్రమే కాక, దైవత్వాన్ని సాధించడం లక్ష్యంగా జీవించాలని గణపతి సూచిస్తున్నాడు. ఇదే లక్షణాన్ని సమన్వయపరుస్తూ గజాసుర వృత్తాంతం మన పురాణాల్లో ఉంది. గజాసుర సంహారార్థం పరమశివుడు కైలాసం నుంచి తరలివెళ్లిన సమయంలో పార్వతీదేవి నలుగుపిండితో బాలుడి బొమ్మను చేసి దానికి ప్రాణం పోసింది. గజాసురుని వధించి తిరిగి వచ్చిన స్వామి బాలుడితో తగువు పడి అతడి శిరసును ఖండిస్తే, గజముఖాన్ని తీసుకువచ్చి తిరిగి ప్రాణం పోశాడు. పార్వతీ పరమేశ్వరులు ప్రకృతి పురుషులు. నలుగుపిండి పదార్థానికి, గజముఖం జీవశక్తికి ప్రతిరూపాలు. సృష్టి ప్రారంభ స్థానమైన మూలాధారానికి అధిపతి కావటం వల్లే గణపతి తొలి పూజలందుకుంటున్నాడు. గణపతి

సంపూర్ణమైన కుండలినీ శక్తికి ప్రతీక. కుండలినీ శక్తి మూలాధారం నుంచి ప్రారంభమై సహస్రారం దాకా పైపైకి ఎదుగుతూ వస్తుంటుంది. చిత్తూరు జిల్లా కాణిపాకంలోని వినాయకుడు ఈ కుండలిని శక్తికి గుర్తు, ఆయన నీటి లోంచి క్రమక్రమంగా పైకి ఎదుగుతూ వస్తుండటం ప్రత్యక్ష ఉదాహరణ.

OWNED, PUBLISHED AND PRINTED BY **TIRUMALASHETTY RAMACHANDRA RAO**, PRINTED AT VAIBHAV ART PRINTERS, #11-5-419, RED HILLS, LAKADIKAPOOL, HYDERABAD500004, TELANGANA, PUBLISHED AT 6-1-628/4/7, MARKET ROAD, KHIRATABAD, HYDERABAD-4, TELANGANA EDITOR : **BOMMAKANTI SHRAVAN KUMAR**, RNI REGD NUMBER: APTEL/2008/26409, CELL: 9666711515, EMAIL: rhushinews@gmail.com